నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 12 పేజీలు

## వలస కూలీలా..... కరడు గట్టిన నేరస్తులా....?

- జిల్లాలో పది రోజుల్లో రెండు దారుణ హత్యలు
- రెండు హత్యల్లోనూ వలస కూలీలే నిందితులు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు
- వారితో దారుణాలు జరిగితే బాధ్యులేవరు
- స్థానిక కూలీల కంటే తక్కువ జీతానికే పనిచేస్తున్న వలస కూలీలు
- పూర్తి వివరాలు తెలుసుకోకుండానే పనిలో పెట్టుకుంటున్న యాజమాన్యాలు




**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇతర రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వలస వస్తున్న కూలీల్లో నేర చరిత్ర కలిగిన వారు కూడా ఉంటున్నారేమో అనే సందేహాన్ని జిల్లాలో పది రోజుల్లోనే జరిగిన రెండు దారుణ హత్యలు బలపరుస్తున్నాయి. ఉపాధి కోసం వచ్చి పనులు చేసుకుంటే తప్పు లేదు కాని కొందరు కూలీలు చిన్న విషయాలకు గొడవకు దిగి వీరంగం సృష్టించడమే కాకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. జిల్లాలో ఇటుక బట్టీలు, బార్లు,హెూటల్లు,రెస్టారెంట్లు, భవన నిర్మాణ రంగంలో, రైస్ మిల్లుల్లో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, ఖారీలు తయారు చేసే ఫ్యాక్టరీలలో, బేకరీ ఐటమ్ మేకింగ్ పాయింట్లలో ఇతర రాష్ట్రాల కూలీలను ఎక్కువగా వాడుతుంటారు. ఛత్తీస్ ఘడ్, బిహార్,ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్,ఒరిస్సా, కేరళ, మహారాష్ట్రతో పాటు నేపాల్ దేశం నుండి వలస కూలీలు ఆయా రంగాల్లో పని చేస్తున్నారు. స్థానిక కూలీల కంటే తక్కువ డబ్బులకే పని చేసే వలస కూలీలను పనిలో పెట్టుకునే స్థానిక యాజమాన్యాలు తమ వ్యాపారాలు సాఫీగా నడిస్తే చాలు కూలీల పూర్వపరాలతో తమకేం పని అని నిర్లక్ష్యం చేయడం వలన భారీ మూల్యం అమాయక ప్రజలు (మిగతా 2లో)




విశ్వవిద్యాలయాలు

## నాణ్యమైన విద్యను అందించాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

- మౌలిక సదుపాయాల కల్పనకు ఈ ప్రభుత్వం ముందుంటుంది
- విద్యా ఆరోగ్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళు
- శాతవాహనలో ఎస్టీ బాలుర, బాలికల వసతి గృహాల శంకుస్థాపన చేసిన మంత్రులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శాతవాహన విశ్వవిద్యాలయం బాలికల హాస్టల్ ప్రాంగణంలో ఆదివాసి బిడ్డల కొరకు బాలుర, బాలికల (ఎస్టీ) హాస్టల్స్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వసతి గృహాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన హాస్టల్ భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా (మిగతా 2లో)



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్

## నూతన లోగో ఆవిష్కరణ

- నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్, కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు ప్రత్యేకంగా రూపొందించిన నూతన లోగోను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ లోగోను ఇకపై రాష్ట్ర పోలీసు లోగోతో పాటు పోలీసుల యూనిఫామ్‌పై ధరించవచ్చని కమీషనర్ తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ తర్వాత సొంత లోగోను కలిగి ఉన్న నాలుగో కమీషనరేట్‌గా కరీంనగర్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. 2లో






## శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ) అవతారంలో శ్రీ దేవీ అమ్మవారు

**సూర్య కరీంనగర్**

2లో

## వ్యక్తి దారుణ హత్య

- స్వప్న బార్‌లో సిబ్బంది మధ్య ఘర్షణ - అడ్డుకోబోయిన వ్యక్తి హత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ రోడ్డు వైపు గల స్వప్న బార్, రెస్టారెంట్‌లో సిబ్బంది మధ్య బుధవారం అర్ధరాత్రి ఘర్షణ జరిగింది. వారికి నచ్చజెప్పడానికి వెళ్లిన వ్యక్తిని దారుణంగా కొట్టి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాగిన మైకంలో నేపాల్‌కు చెందిన చరణ్ దీప్ సింగ్ తోటి లేబర్లతో గొడవకు దిగాడు.గొడవ సర్దిచెప్పేందుకు వెళ్ళిన వెయిటర్ వంగా శ్రీనివాస్ యాదవ్ (44)ను కోపంతో బీరు బాటిల్‌తో శ్రీనివాస్ తలపై బలంగా దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి మృతుని భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.






# వలస కూలీలా......కరడు గట్టిన నేరస్తులా......?

**(మొదటి పేజీ తరువాయి)**

చెల్లించవలసి వస్తుంది.ఆయా వ్యాపార రంగాల్లో వినియోగిస్తున్న కూలీల వివరాలను పర్యవేక్షించ వలసిన పోలీస్, రెవెన్యూ, లేబర్ వంటి శాఖలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతోనే దారుణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంటే అధికారుల నిర్లక్ష్యం యజమాన్యాల కక్కుర్తి వెరసి సామాన్యులకు శాపంగా మారుతుంది.

**క్షణికావేశంలో దారుణాలు**

జిల్లాలో గత పది రోజుల్లో వలస కూలీలు రెండు హత్యలకు పాల్పడ్డారు. ఈ రెండు ఘటనలు క్షణికావేశంలో, మద్యం మత్తులో చేసినవే అని తెలుస్తుంది. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట శివార్లలో ఈ నెల 15 న అర్ధరాత్రి కేవలం రూ 300 కోసం జగిత్యాలకు చెందిన ఆటో డ్రైవర్ ను బిహార్ రాష్ట్రం సంస్తిపూర్ జిల్లాకు చెందిన దర్శన్ సాహ్ని, సునీల్ సాహ్ని అనే ఇద్దరు బిహార్ కూలీలు కొట్టి చంపారు. వీరు ఓ




రైస్ మిల్లులో కూలీలుగా పని చేస్తున్నారు. తాజాగా జగిత్యాల పట్టణంలోని స్వప్న దాబాలో పని చేసే జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లికి చెందిన శ్రీనివాస్ ను అదే బార్ లో పని చేస్తున్న నేపాల్ కు చెందిన ఓ కూలీ కొట్టి చంపాడు. ఇలా పది రోజుల వ్యవది లోనే వలస కూలీల చేతుల్లో జిల్లా వాసులు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.

**- వలస కూలీలను పనిలో పెట్టుకునే యజమాన్యాల నిర్లక్ష్యం**

జిల్లాలో వివిధ రంగాల్లో వలస కూలీలను పనిలో పెట్టుకునే యాజమాన్యాలు కూలీలు తక్కువ జీతానికి పని చేస్తే చాలు అనుకుంటున్నారు. ఏదైనా ఘటనలు జరిగితే మాత్రం మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటున్నారు. అయితే కూలీలకు సంబందించిన పూర్తి వివరాలు, వారి గత చరిత్ర వంటివి సేకరించినట్టయితే దారుణాలు జరిగి ఉండకపోవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు అధికారులు కూడా తరచుగా వ్యాపార సంస్థలు, ఫ్యాక్టరీల్లో తనిఖీలు నిర్వహించకపోవడం కూలీల వివరాలు సేకరించక పోవడం కూడా హత్యలకు కారణాలవుతున్నాయని ప్రచారం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు జిల్లాలోని వలస కూలీల వివరాలు సేకరించి మరిన్ని ఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా వలస కూలీల వ్యవహారాలకు యాజమాన్యాలను బాధ్యులను చేస్తే నిజమైన వలస కూలీలకు న్యాయం చేసినవారవుతారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# విశ్వవిద్యాలయాలు నాణ్యమైన విద్యను అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాస్టల్ వసతి కావాలని రాష్ట్రం తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల కొరకు ఆదివాసి, గిరిజన బిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తుందని దానిలో భాగంగా 20 కోట్ల విలువైన రెండు హాస్టల్ భవనాలను చెరొక పదికోట్లతో నిర్మించడానికి ఆర్థిక సహాయం చేసిందని దీనితో విశ్వవిద్యాలయాలలో ఆదివాసీ, గిరిజన బిడ్డలకు హాస్టల్ సౌకర్యాలు సమకూరుతాయని ఉన్నత విద్యను నేర్చుకోవడం కొరకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన నాయకత్వంలో ఎన్నో మంచి మార్పులు వచ్చాయని దాన్లో భాగంగా హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కళాశాల, కరీంనగర్ లో ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం, ఫార్మసీ కోర్సులు తీసుకురావడం చాలా అభినందదా యకమని ఈ జిల్లాకు విద్య, వైద్య సౌకర్యాలకై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి కరమైన పనులు జరిగాయని ప్రజల ఆకాంక్ష కోసము విద్య సంక్షేమ కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు



సాగిపోవటానికి రాష్ట్ర ఖజానాలో సరిపోయే డబ్బులు లేనప్పటికీ మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.అంతేకా కుండా విశ్వవిద్యాలయము కూడా యుజిసి గ్రేడింగ్, నాక్, ఏ ఐ సి టి ఈ మార్గదర్శకాలను అనుసరించి నాణ్యమైన విద్యను అందించడానికి అధ్యాపకులు కష్టపడాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పడాలని కోరుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారము విద్యను ముందుకు తీసుకెళ్లాలని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లల్ని విశ్వవిద్యాలయాలకు పంపుతున్నారని వారి ఆశలను సజీవంగా నిలిపి దేశ విదేశాలలో శాతవాహన పేరు విద్యా ప్రమాణాలు విషయంలో ప్రథమంగా నిలిచేందుకు ప్రయత్నం చేయాలని ఆశిస్తున్నామన్నారు.భవిష్యత్తు తెలంగాణను అభివృద్ధి దిశలో తీసుకెళ్లి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేల సత్పతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నో ఉపాధి అవకాశాలను ప్రజల కొరకు ఏర్పాటు చేస్తుందని, నాణ్యమైన ఉన్నత విద్యతోనే విద్యార్థులు మంచి ఉద్యోగాలు సంపాదించుకుంటారని విశ్వవిద్యాలయాలలో మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉంటేనే నాణ్యమైన విద్య కూడా విద్యార్థులకు అందుతుందని ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా పేదవారికి మంచి విద్య అందించేందుకు నడుము కట్టిందని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు, ఆర్ టి ఐ అధికారి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ర్ ఆచార్య జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు విసి డాక్టర్ బి హరికాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత, విశ్వవిద్యాలయ చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌కు నూతన లోగో ఆవిష్కరణ

**(మొదటి పేజీ తరువాయి)**

అనంతరం, సమావేశంలో పాల్గొన్న అధికారులకు కమీషనర్ గౌష్ ఆలం పలు కీలక సూచనలు చేశారు.పిటిషన్ల మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శించి సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు.
ఎస్.హెచ్.ఓ.లు పోలీస్ స్టేషన్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డివిజన్‌ను సెక్టార్లు, సబ్-సెక్టార్లుగా విభజించి,




ప్రతి సెక్టార్‌కి ఒక ఇన్‌ఛార్జ్‌ని నియమించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని, మాదక ద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, పీ.డీ.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం పాఠశాలలు, కళాశాలల్లో 'యాంటీ డ్రగ్ కమిటీలను' ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్‌లో అమలు చేస్తున్న ట్రాఫిక్ నివారణ చర్యలను అనుసరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ (పరిపాలన), భీంరావు (ఏ.ఆర్.), పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ) అవతారంలో అమ్మవారు

**సూర్య కరీంనగర్**

శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాశక్తి దేవాలయంలో నాల్గవ రోజు గురువారం, శ్రీ కాత్యాయని దేవి (కూష్మాండ) అవతారంలో, పండ్ల అలంకరణలో శ్రీ మహాదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.



శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు.

## నేటి నుండి మద్యం దుకాణాలకు టెండర్ల స్వీకరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




మద్యం దుకాణాలకు 2025-27 సంవత్సరానికి సంబంధించిన టెండర్ దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు స్వీకరించనున్నారు. మద్యం దుకాణాల డ్రా ను కలెక్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 23న తీయనున్నారు. జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు ,8 ఎస్సీలకు కేటాయించారు. ఈ 22 షాపులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెంట్, జిల్లా బిసి సంక్షేమ శాఖ , జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికార్ల ఆధ్వర్యంలో గౌడ, ఎస్సీ రిజర్వేషన్ల కోసం డ్రా తీయడం జరుగుతుంది.వైన్ షాప్ అప్లికేషను సెప్టెంబర్ 26 నుంచి స్వీకరించనున్నారు.ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ .3,00,000 కాగా మద్యం దుకాణాల గడువు 2025-2027 రెండు సంవత్సరాలకు ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ . సత్యనారా యణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ సిహెచ్. రాజమౌళి, జగిత్యాల సిఐ వై .సర్వేశ్వరరావు, ఎస్ఐలు మేఘమాల, రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- అమ్మవారి సేవలో ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజశ్యామల దేవి కుంకుమ పూజ, పల్లకి సేవలో రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఉంటుందని సూచించారు.దేవా,దేవి అమ్మవార్ల దీవెన్లతో అందరు సంతోషంగా ఉండాలని అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు.రాజన్న ఆలయంలో అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపాల్లో దర్శనం ఇస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు వడ్డేపల్లి శ్రీనివాసన్ , నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శిలు పాత రమేష్,తుకారాం గౌడ్ పట్టణ, మండల అధ్యక్షులు కొక్కు గంగాధర్, రెంటం జగదీష్, కుమ్మరి తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సిరికొండ రాజన్న, ఆముదరాజు,ఇట్యాల రాము, దురిశెట్టి మమత, సీనియర్ నాయకులు జున్ను రాజేందర్, మరిపెల్లి సత్యం, చందోలి లక్ష్మణ్, బద్దెల గంగరాజం, దిటీ వెంకటేష్, కా శెట్టి తిరుపతి, మామిడాల రాజగోపాల్, దురుశెట్టి రమణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# “స్థానికం” పై ఉత్కంఠ?

**- స్థానిక ఎన్నికలు ఇటీవల ఉన్నట్టా...? లేనట్టా...?**
**- ఎప్పుడు నిర్వహిస్తారోనని ఆశావాహుల ఎదురు చూపులు**
**- పాలకవర్గం లేక కుంటు పడిన వ్యవస్థ**



**సూర్య గంభీరావుపేట**

“స్థానిక” ఎన్నికలపై ఆశావాహులలో ఉత్కంఠ నెలకొంది. ఇగ వచ్చే.. అగవచ్చే..నోటిఫికేషన్ అంటూ నెలలు గడుస్తుండడంతో పల్లెల్లో ఆశావాహులు నిరుత్సాహపడుతున్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా.? లేదంటే కొత్త రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా...? అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఏ రిజర్వేషన్ ప్రకారం అయినా తొందరగా ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందని నాయకులు,ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలకవర్గం లేక గ్రామాలలో పాలన కుంటు పడింది. గ్రామపంచాయతీలో పాలకవర్గాల పదవీకాలం 2024 ఫిబ్రవరి మొదటి వారంలో ముగియడంతో గ్రామాల్లోని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సెప్టెంబర్ నెలలోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిన నోటిఫికేషన్ రాకపోవడంతో అటు నాయకులు ఇటు ప్రజలు నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం తొందరగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటదనే ప్రజల నుండి పెద్దగా అభిప్రాయం వ్యక్తం మవుతోంది.

# ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కలెక్టర్ పరిశీలన. స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు చేయాలని మండల వైద్యసిబ్బంది ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు కొనసాగనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్లో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి పల్లె దవాఖానలో గురువారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళలకు వివిధ పరీక్షలు వైద్యులు, సిబ్బంది చేస్తుండగా ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రత్యేక వైద్య నిపుణులు ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత దయాబెటిస్,



రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబముఅనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులతో కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, దయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్షలు చేస్తారని, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారికి కావలసిన మందులు, పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించాలని ఆదేశించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.శిబిరంలో వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతంకై ప్రాణాలర్పించిన యోధుడు దీన్ దయాల్

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**


**సూర్య వేములవాడ**



వేములవాడ భారతీ య జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో గురువారం దీన్ దయాల్ జయంతి ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి,కిరణ్,బిల్లా కృష్ణ,మంత్రి రమేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాల్ జయంతి వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాల్ జయంతి వేడుకలు గురువారం రోజున ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమం లోబీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు, మార్త సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, కౌన్సిల్ మెంబర్ పోన్నేటి రాకేష్, బూత్ అధ్యక్షులు, బోరుగాయ తిరుపతి, చిర్రం తిరుపతి, మర్రి రాజు, నాయకులు మల్లారెడ్డి, నరసయ్య, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చి ప్రయాణికులకు ఊరట కలిగించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రం నుండి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై సుద్దాల–మారుపాక గ్రామాల మధ్య గల రోడ్పై గుంత లు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో, గురువారం కాంగ్రెస్ నాయకులు స్వయంగా ముందుకొచ్చి గుంతలను పూడ్చారు. కల్వర్టు దెబ్బతిని తరచూ గుంతలు పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతుండగా, పలుమార్లు అధికారులకు తెలిపినా సమస్య పరిష్కారం కాలేదు.ఈ పరిస్థితిని గమనిం చిన మంగళ్లపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాధవేణి బాలరాజు డస్ట్ పోసి గుంతలను పూడ్చి ప్రయాణికులకు తాత్కాలిక ఊరట కలిగిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలే మా సమస్యలుగా పరిష్కారిస్తామని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే మా కర్తవ్యం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, శేఖర్, పరశురాములు, మల్లేశం, మహేష్, హరీష్, నాగరాజు, దాసు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణలో 3.29 టిఎంసిలు

**సూర ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ 3.05 సామర్థ్యం గల రిజర్వాయర్లో 3.29 టిఎంసిల నీటిని నిల్వ వుంచారు.గత రెండు రోజుల నుండీ ఎత్తిపోతలు నిల్పి వేశారు.

## దుర్గాదేవి మండప నిర్వాహకులకు మాజీ సర్పంచ్ జిత్తు రూ.5 వేలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలోని దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండప నిర్వాహకులకు తాజా మాజీ సర్పంచ్ గొడిశేల జితేందర్ గౌడ్ చందాగా రూ.5 వేలను అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు జితేందర్ గౌడ్కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ మాసంపై అవగాహన కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**



పోషణమాసంను పురస్కరించుకొని డిడబ్ల్యుఓ, సిడిపిఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ లక్ష్మీరాజం,సిడిపిఓ ఉమా రాణిలు మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం,పిల్లలకు అన్నప్రాసన,అక్షరబ్యాసం,పుట్టినరోజు వేడుకలు,ప్రీ స్కూల్ పుస్తకాలు,పోషకాహారములపై అవగాహన కల్పించారు.అదేవిధంగా నిత్య జీవితంలో నూనె, పంచదార లాంటి పదార్థాలను వాడకం తగ్గించాలని కోరారు.1000రోజుల ప్రాముఖ్యతపై వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుష్మిత,అంగన్వాడి



టీచర్స్ జి.వింద్యారాణి, జి.అరుణ, బి.పద్మలత, ఆర్.సునీత, జి.జ్యోతి, ఎన్.మం జుల ఆయాలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత కడారికి కన్నీటి వీడ్కోలు

**సూర్య తంగళ్లపల్లి**



మావోయిస్టు పార్టీ అగ్రనేత పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస(69) చత్తీస్గడ్లో జరిగిన ఎన్కౌంటర్లో మరణించగా మృత దేహం గోపాలరావుపల్లి గ్రామంలో తన స్వగృహానికి కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విప్లవ అభిమానులు హాజరయ్యారు.కడారి సత్యనారాయణ రెడ్డి కి చివరిసారి వీడ్కోలు పలికి నివాళులు అర్పించడానికి విరసం కార్యదర్శి పాణి,ప్రజా సంఘాల నాయకులు గాదే ఇన్నయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు, అమరవీరుల బంధు మిత్రుల కమిటీ నాయకురాలు పద్మ, కోస బ్యాచ్ మేట్ టీఎన్జీవో మాజీ అధ్యక్షులు,బేవరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కలమండలి కళాకారులు విప్లవ పాటలు తో గోపాలరావు పల్లెలో మారుమోగాయి.గ్రామస్తులు కడారికి గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కడారి చిన్ననాటి మిత్రులు 45 సంవత్సరాలుగా ఊరికి కుటుంబానికి దూరంగా ఉన్నారని అన్నారు.

## గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా కట్ట విజయకుమార్**

**సూర్య బోయినపల్లి**



తడగొండ గ్రామంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా కట్ట విజయకుమార్, ఉపాధ్యక్షులుగా సావనపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా కట్ట భూమేష్, కోశాధికారిగా కట్ట ప్రభాకర్, సంయుక్త కార్యదర్శిగా కట్టసత్తయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వారికి మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట శేఖర్ శుభాకాంక్షలు తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 4


# యూరియా కొరతపై కేంద్రాన్ని విమర్శించే అవసరం లేదు

**- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా పనిచేస్తున్న ప్రభుత్వం**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అండగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో 20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత కు అనేక కారణాలు ఉన్నాయని,కేంద్రాన్ని విమర్శించి రాజకీయం చేయడం అవసరం లేదని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందని సంజయ్ కుమార్ అన్నారు.





తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేపట్టిందనీ, రాష్ట్రంలోనే ఎస్సీ సబ్ ప్లాన్, ఈ జి ఎస్ నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందన్నారు. గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించడం, పశు వైద్య శాల నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగిందన్నారు. రైతులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, దేశంలో ఎక్కడాలేని విధంగా ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ మరయు రైతు భరోసా అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో యూరియా కొరత కు అనేక కారణాలు ఉన్నాయని,కేంద్రాన్ని విమర్శించి రాజకీయం చేయడం అవసరం లేదని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా ప్రభుత్వం పని చేస్తుందని ఉచిత బస్సు,200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, మహిళ సంఘాల కు ఆర్థిక చేయుతా, వ్యవసాయ యాంత్రీకరణ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్ రావు, ఎంపీడీవో రమాదేవి, డిఈ మిలింద్, ఎంపిఓ రవి బాబు, ఎంఇఓ గంగాధర్, మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు, మాజీ సర్పంచ్‌లు బాలముకుందాం రౌతు, గంగాధర్, మల్లారెడ్డి, ప్రకాష్, బుర్ర ప్రవీణ్, మాజీ ఎంపిటిసి శంకర్, మాజీ ఉపసర్పంచ్ రమ్యశ్రీ రాజగోపాల్ రావు, నాయకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రవీందర్రావు, శాంతపు రావ్, రామకిషన్, శ్రీకాంత్, నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్యకు కారణమైన నిందితుడికి జైలు శిక్ష

**- నేరం చేసి శిక్ష నుండి తప్పించు కోలేరు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

మహిళలను తరచూ వెంబడిస్తూ లైంగిక కోరికలు తీర్చమని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ, ఫోన్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడు మొహమ్మద్ రహీం(38)కు మెట్‌పల్లి సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి డి.నాగేశ్వర్ రావు ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రెండువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన బాధిత మహిళను నిందితుడు రాజన్న సిరిసిల్ల జిల్లా జొగాపూర్ గ్రామంకి చెందిన మొహమ్మద్ రహీం తరచు వెంబడిస్తూ తన లైంగిక కోరికలు తీర్చమని శారిరకముగా మానసికముగా వేదిస్తూ, తరచు అట్టి మహిళకు, ఫోన్ కాల్స్ చేస్తూ, అసబ్యకరంగా మాట్లాడడం, బెదిరించడం జరిగినది. ఇట్టి వేదిం పుల గురించి బాదిత మహిళా 2018 ఫిబ్రవరి ఒకటిన మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శంకర్ రావు నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశా రు. శారీరకంగా, మానసికంగా వేదించడం వంటి కేసులు నమోదు అయన తరువాత సైతం నిందితుడు తన ప్రవర్తనలో మార్పు రాకపోగా బాధితురాలిని, ఆమె భర్తను, కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా వేధించడం వంటివి చేయడం జరిగినది. బాదిత మహిళ అవమానం తట్టుకోలేక 2018 మార్చి 25న ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగినది. ఈ సంఘటనపై మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై మరొక కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తిచేసిన పోలీసులు, కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగినది. విచారణ అనంతరం, సాక్ష్యాలు, వాంగ్మూలాలు సమీక్షించిన న్యాయమూర్తి D. నాగేశ్వర్ రావు నిందితుడు మొహమ్మద్ రహీంకు 5 సంవత్సరాల జైలు శిక్ష రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు. పై కేస్‌లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ ఆనంద్ గౌడ్, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్.ఐ శంకర్ రావు, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ వినోద్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న త్రిశక్తి మాత అమ్మవారు

**- గణేశ నవదుర్గా మండలి సేవా సమితి ఆధ్వర్యంలో దేవికి ప్రత్యేక పూజలు**

**సూర్య కోరుట్ల టౌన్**

కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో గణేశ నవదుర్గా మండలి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇదే తరహాలో గురువారం కోరుట్ల పట్టణ త్రిశక్తి ఆలయంలో గణేశ నవదుర్గా మండలి సేవా సమితి ఆధ్వ ర్యంలో త్రిశక్తి ఆలయంలో దుర్గాశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు,కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ త్రిశక్తి మాత ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి భారీ సంఖ్యలో మహిళలు మంగళ హారతులతో తరలివచ్చి



కుంకుమార్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.రోజు చండీ హవనం, శుక్రవారం బోనాల పండుగ, శనివారం లక్ష గాజుల అర్చన,సోమవారం సరస్వతి పూజ,సామూహిక అక్ష రాభ్యాసం,మంగళవారం దుర్గాష్టమి చండి హవనం నిర్వహించిన అనంత రం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గణేష్,శ్రీనివాస్‌లు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్,ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్,కోశాధికారి అడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రం

## రోడ్డు బాగుచేయండి..



మెట్‌పల్లి నుండి ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ వెళ్ళే రోడ్డులో సింగపూర్ కెనాల్ బ్రిడ్జ్ నుండి కిలో మీటర్ మెర ఆర్ అండ్ బి రోడ్ గుంతలు పడి ప్రమాదకరంగా మారింది దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకముందు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుకు మరమత్తులు చేయించి. రోడ్డును బాగుచేయండి.

**- కోటగిరి చైతన్య, అడ్వకేట్**
**గోధూర్, ఇబ్రహీంపట్నం**

# శేష వాహనంపై స్వామివారు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామంలో పురాతన అనంత పద్మనాభ స్వామి కోవెల నుండి దసరా నవరాత్రులను పురస్కరించుకొని తృతీయ దినమున స్వామివారు శేష వాహనంపై ఆసీనులై పురవీధుల గుండా ఊరేగారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారిని కోరిన కొరికుల నెరవేరాలని వేడుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారి సేవకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అనంతగిరిదర్, భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# త్రి శక్తి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద త్రి శక్తి ఆలయంలో ప్రతిష్టించిన అమ్మవారికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. పురోహితులు విదమౌళి శర్మ వేదమంత్రోచరణల మధ్య కుంకుమ పూజలు, చండీ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, గణేష్, బేతు భాస్కర్, ఉడుత శ్రీనివాస్, కార్తీక్, గుజ్జేటి శ్రీనివాస్, ఆడెపు రమణ, జోగా జగదీశ్వర్, అన్నం నాగరాజు, గుంటుక శ్యామ్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**సూర్య జగిత్యాల టౌన్**



పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాలలోని తహశీల్ చౌరస్తా వద్ద పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, చిట్ల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాదం, సింగం గంగాధర్,నారెందులా శ్రీనివాస్,గడాసు భుమన్నా,తునికి అంజన్న, బండారి మల్లికార్జున్, బొందుకురి శ్రీనివాస్, రామచంద్రం, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# గాంధీ జయంతి, దసరా పండుగ ఒక్కరోజు ఎలా!

**-అహింస దినోత్సవంగా గాంధీ జయంతి -దసరా గురించి చెప్పవలసిన అవసరం లేదు!**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అక్టోబర్-2 వ తేదీకి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ రోజు గాంధీ జయంతి. భారతదేశంలో గాంధీ జయంతి సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటించారు. 15 జూన్ 2007 న ఐక్యరాజ్యసమితికి చెందిన సాధారణ సభ అక్టోబర్-2 ను ప్రపంచ అహింసా దినంగా ప్రకటించారు. ఈరోజు దేశంలో ఎక్కడ జంతుబలి చేయరాదు, మద్యపానం నిషేధం. ఈరోజు ఎవరు మద్యపానం దుకాణంలు , మటన్, చికెన్ షాపులు తీయరాదు. ఇదే రోజున దసరా రావడం జరిగింది. తెలంగాణలో ఇది అతి పెద్ద పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాండ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు, పదవ రోజు విజయ దశమి తో కలిసి 'దసరా' అంటారు విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజుగా అభివర్ణిస్తారు. ఈరోజు తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ చూసినా జంతు వధ జరుగుతుంది. మద్యం సేవించి చిందులు వేస్తారు.






**ఈ రెండు పండుగలు ఒక్కరోజు ఎలా?:-**

దసరా పండుగ, గాంధీ జయంతి ఒక్కరోజే (అక్టోబర్-2) రావడంతో అందరిలో సందిగ్ధం నెలకొంది. అహింస దినోత్సవం కావడంతో జంతుబలి చేయరాదు. మద్యం దుకాణాలు, మటన్, చికెన్ దుకాణాలు మూసివేయాలి. ఇక దసరా పండుగ దీనికి ఆపోజిట్ గా ఉంటుంది. ఉత్సాహంగా, ఉల్లాసంగా ఎగరాలి మటన్ తినాలి, మద్యం సేవించలనే దృక్పథంతో దసరా పండుగ సాగుతుంది.

**ఒక్క సెలవు-రెండు పండుగలు:-**

ఒక్క సెలవు రోజే రెండు పండుగలు వచ్చాయి. దీంతో సింగరేణి ప్రాంతం, ఇతర ప్రాంతాలలో ఉద్యోగులకు, ఇతర ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో అందరూ సందిగ్ధంలో ఉన్నారు.

**తేదీ ప్రకారం గాంధీ జయంతి, తిథి ప్రకారం దసరా:-**

**-సౌమిత్రి కృష్ణమాచార్యులు, పూజారి, రత్నాపూర్**

అక్టోబర్-2వ తేదీ ప్రకారం గాంధీ జయంతి వచ్చింది. తిథి ప్రకారం దసరా పండుగ వచ్చింది. అందుకే రెండు పండుగలు ఒక్క రోజు వచ్చాయి. ఒక్కరోజే వచ్చాయి. గాంధీ జయంతి సందర్భంగా అహింస చేయరాదు. దసరా రావడంతో అందరికి ఏమి చేయాలో పాలుపోవడం లేదు. పండుగలు మాత్రమే ఒక్క రోజు వచ్చాయి.

**పండుగ రోజు మారిస్తే బాగుంటుంది:-**

**-ఆకుల వెంకన్న, ఐఎఫ్టీయూ నాయకులు**

అక్టోబర్-2న గాంధీ జయంతి. ఈ తేదీని మార్చరాదు. దసరా పండుగ రోజు ను మార్చుతే బాగుంటుంది. రెండు పండుగలు ఒక్క రోజు రావడంతోనే ఇబ్బందులు.

**ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి:-**

**-బత్తుల రమేష్, స్థానిక నాయకులు**

అక్టోబర్-2న గాంధీ జయంతి, దసరా పండుగ ఒక్క రోజు రావడం జరిగింది. దీనిపై సింగరేణిలో, ఇతర ప్రాంతాల్లో దసరా ను మార్చుతే బాగుంటుంది.

## నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టరుకు ఏబివిపి నేతల ఫిర్యాదు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ల్యాబ్ ఫీజు, యూనిఫాం ఫీజు, పుస్తకాల ఫీజు పేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న గోదావరిఖని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన్నను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి నేతలు గురువారం జిల్లా అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి నిధులు రావడంలేదని అందుకే విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొనడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తీర్ణత మార్కులు వేస్తామని, లేదంటే ఫెయిల్ చేసి జీవితం నాశనం చేస్తామని విద్యార్థులను బెదిరించడం పట్ల రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రాజశేఖర్ హెచ్చరించారు. అదనపు కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో స్టూడెంట్ ఫర్ దెవలప్మెంటు రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, ఉన్నారు.

## దుర్గా దేవి మంటపం లో భక్తులకు అన్న దానం

**సూర్య ఎలిగేడు**



దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సుల్తాన్ పూర్ లో గురువారం భవాని యూత్ ఆధ్వ ర్యంలో ప్రతిష్ఠించిన దుర్గ దేవి మంటపంలో అన్న దానం చేశారు. పలు రకాల వంట కాలతో తయా రు చేసిన నైవేద్యాలు దుర్గామాతకు సమర్పించారు. మహిళలు మంగళ హారతులతో తరలి వచ్చి ప్రత్యేక పూజలు, సాయంత్రం దీపారాధన చేశారు. దుర్గాదేవి అన్నపూర్ణ అలంకరణ రూపంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంల లో భవాని దీక్ష పరులు శ్రీకాంత్, ప్రీతం సాయి, సన్నీ, రాకేష్, హరీష్, అనిల్ , శేఖర్ ,భక్తులు మంద స్వామి, అజయ్, పెద్ద కురుమ శేఖర్, సతీష్, శ్రీరామ్, శ్రీకాంత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పొత్కపల్లి ఎస్సై రమేష్**

**సూర్య ఓదెల**

మానేరు పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఓదెల మండల ప్రజలు మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై దికొండ రమేష్ తెలిపారు. మండలంలోని గ్రామాలైన గుంపుల గ్రామం శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు, గుంపుల, ఇందుర్తి ,బాయమ్మపల్లి ,రూప్ నారాయణపేట ,పోత్కపల్లి, మడక ,కనగర్తి, కేశవాపూర్ గుండ్లపల్లి గ్రామాల ప్రజలు రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల వారు మానేరు నదిని దాటే ప్రయత్నం చేయవద్దని భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, జలాశయాలు,చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు బయట రావద్దని, వరద ప్రవాహల వద్ద బందోబస్త్ ఉన్న పోలీస్ సిబ్బంది సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఆయన అన్నారు.

## దుర్గామాత పూజ లో పాల్గొన్న జిఎంలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి రామగుండం-3 ఏరి యాలోని సి.హెచ్.పి నందు దుర్గామాత శరన్నవరాత్రి మహో త్సవాల సందర్భంగా గురువారం మహా ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు పాల్గొని దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం నిర్వహించిన మహా ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్టోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, మేనేజర్ రావుల పాపయ్య తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎల్.పి గని బిఎంఎస్ ఫిట్ కమిటీ నియామకం

**-ఫిట్ సెక్రటరీ గా మీనుగు సంతోష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కమిటీని గురువారం నియమించారు. ఆర్జీ-3 ఏరియా బ్రాంచ్ కార్యదర్శి రౌతు రమేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ లు అడ్రియాల గని ఫిట్ కమిటీ నియామకమైన సందర్భంగా మేనేజర్ సునీల్ కుమార్ ధ్రువీకరణ పత్రం అందించారు. ఫిట్ సెక్రటరీ గా మీనుగు సంతోష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, కందుల మహేష్, చాట్ల వెంకటేష్, ఫిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కనగంటి మహేష్, ఆర్ సాగర్, జి.తిరుపతి,రిలే 'డీ' ఇంచార్జ్ గా రాయవేని రమేష్, రిలే 'ఏ' ఇన్చార్జ్ - అరుణ్, రిలే 'బీ' ఇన్చార్జ్ -బి మరి సంతోష్, రిలే 'సీ' ఇన్చార్జ్ -ఏ వెంకట సాయి, రిలే '8పీఎం' ఇన్చార్జ్ -వావిలాల లక్ష్మణ్ ను ఎన్నుకున్నారు. బదిలీ పై వెళ్తున్న అడ్రియాల గని మేనేజర్ సునీల్ కుమార్ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఆర్జీ-3 ఏరియా ఆర్గనైజర్ సెక్రటరీ జాడి వెంకటేష్, ఓసీపీ-1 ఫిట్ సెక్రటరీ పాకా కృష్ణ ,ఏఎల్పి ఫిట్ కమిటీ సభ్యులు వెంకటేష్ సంతోష్,లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి కి ఘన సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సి ంహ కు తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ సభ్యులు మాదురి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఫార్మసిస్టులు పూల గుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రికి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే ఫార్మసిస్టుల సమస్యలపై చర్చించారు. ఆయన వెంట తోడుపునూరి రాజు, నాగ సాయి శ్రీకేష్ ఉన్నారు.

## చెట్టు మీద నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో గురువారం గీత కార్మికుడు నేరెళ్ల శంకర్(53) కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈత చెట్టు ఎక్కుతున్న క్రమంలో వర్షం ఉండటంతో జారీ చెట్టు పై నుంచి కింద పడ్డాడు. దీంతో నడు ముకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం రంగా ఆయనను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ఎన్ ఎస్ ఎస్ శిబిరం ముగింపు

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమంతునిపేట గ్రామంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియ ర్ కళాశాల( బాలుర) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్- ఎస్ స్పెషల్ క్యాంప్ ముగిసింది . ఈ సమావే శంకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి రవీందర్ రెడ్డి పాల్గొని వాలంటర్లు చేసిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం వాలంటీర్లు చేసిన కార్యక్రమాల నివేదికను పంచాయతీ కార్యదర్శి అశోక్ కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ వేణు , ప్రోగ్రాం ఆఫీసర్ సదయ్య ,వాలంటీర్లు ఉన్నారు.

# కాంగ్రెస్ మారుపేరు ఓట్ చోర్, భ్రష్టాచార్

## - ఎ టు జెడ్ కుంభకోణాల పార్టీ కాంగ్రెస్ - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్

**సూర్య, జగిత్యాల**

దేశ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న కాంగ్రెస్ ను ఎదురుకోలేక బిజెపి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని కేంద్రంలో ఏర్పడ్డ సర్కారుకు చట్టబద్ధత లేదని అధికార దుర్విని యోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉన్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. భారతదేశాన్ని 65 ఏళ్లు పాలించి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాల రాసిన పార్టీ కాంగ్రెస్ అని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల కోసం పని చేస్తే కాంగ్రెస్ కేవలం ముస్లింల కోసం మాత్రమే పనిచేసి వక్ఫ్ బోర్డు, మైనార్టీ చట్టం,370 ఆర్టికల్ లాంటివి తెచ్చిందని అన్నారు. ఇందిరా గాంధీ హాయంలో ఎమర్జెన్సీ విధించి 83 లక్షల హిందువులకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి హిందువుల జనాభా పెరుగుదలకు అడ్డు తగిలిందన్నారు. బీహార్లో జరుగుతున్న ఓటర్ల స్పెషల్ ఎంటెన్సీవ్ రివిజన్లో భాగంగా తొలగించిన ఓటర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన విషయం ఏఐసీసీ,పిసిసి అధ్యక్షులు గుర్తుంచుకోవాలని అన్నారు. మొదటి నుండి ఓట్ చోరికి పాల్పడింది కాంగ్రెస్



పార్టీయేనని స్వాతంత్రం వచ్చాక ఓట్ చోరీకి పాల్పడి నెహ్రూ ప్రధాని అయ్యారని తరువాత ఇందిరాగాంధీ ఓటు చోరీకి పాల్పడి గెలిస్తే ఇట్టి విషయాన్ని అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేయగా ఇందిరాగాంధీని అనర్హురాలిగా అలహాబాద్ హైకోర్టు ప్రకటిస్తే ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండా ఎమర్జెన్సీ విధించి గద్దెచోరీకి పాల్పడిందని అన్నారు. 1968లో రాజీవ్ సోనియాల వివాహం జరుగగ 1983 వరకు సోనియా భారత పౌరసత్వం తీసుకోలేదని కానీ 1980లోనే ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయించుకుని ఓటువేసి చోరీకి పాల్పడిందని అన్నారు. అనంతరం పి.వి నరసింహారావు ప్రధానమంత్రి అయ్యే క్రమంలో పార్లమెంట్లో జరిగిన బలపరీక్షలో సంతలో పశువుల్లాగా ఇతర పార్టీల ఎంపీలను కొనుగోలు చేసి పార్లమెంటు సాక్షిగా డబ్బుల సూట్ కేసులు మార్చుకొని ఓటు చోరీకి పాల్పడిందని అన్నారు.ఫిరోజ్ ఖాన్ను పెళ్లి చేసుకొని సంతానం అయ్యాక కూడా గాంధీ పేరు వాడుకొని నామ్ చోరీకి పాల్పడిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అలాంటప్పుడు బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రతిసారి కుంభకోణాలకు పాల్పడిందని ఎ అంటే ఆదర్శ్ బి అంటే బోఫోర్స్ సి అంటే కోల్ ఇలా ఎ టు జెడ్ కుంభకోణాలకు పాల్పడి దేశంలో అవినీతి పార్టీగా మిగిలిపోయింది అన్నారు. నరేంద్ర మోడీ పదకొండున్నర ఏళ్ల పాలన కాలం స్వర్ణ యుగమని రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్య బద్ధంగా పాలిస్తూ దేశంలోని అన్ని వర్గాలను సమంగా చూస్తు ప్రపంచ దేశాలే నివ్వెర పోయేలా అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోవడం లేదన్నారు.సామాజిక న్యాయం అంటూనే కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన పారదర్శకంగా లేదని తెలంగాణలో ఒక్క క్రిస్టియన్ కుటుంబం ఉన్నట్లు కూడా కులగణనలో లేకపోవడమే ఇందుకు నిదర్శమని అన్నారు. భారత పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల్లో నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబేద్కర్ ను ఓడించి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను బలవంతంగా చొప్పించి అంబెద్కర్ని అవమానించి ఇప్పుడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని జై భీమ్ జై సంవిధాన్ అంటూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ఊరూరా తిరగడం సిగ్గుచేటని అన్నారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ సీనియర్ నాయకులు కట్ట మహేశ్,సింహాచలం సత్యనారాయణ, దూస ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి వెంకట్ గౌడ్ మృతి పట్ల సంతాపం తెలిపిన తెలంగాణ రచయితల సంఘం

**సూర్య, కరీంనగర్**



ప్రముఖ రచయిత, తెలంగాణ వాది కొంపల్లి వెంకట్ గౌడ్ మృతి పట్ల తెలంగాణ రచయి తల సంఘం, సాహితీ గౌతమి కరీంనగర్ సంతాపం తెలిపినారు.ప్రముఖ రచయిత, అనునిత్యం తెలంగాణకై పరితపించిన మన భూమి మట్టిబిడ్డ కొంపల్లి వెంకట్ గౌడ్ ఇక లేరన్న వార్త తీవ్ర వేదనకు గురి చేసింది. వారి అకాల మరణం తెలంగాణ సాహిత్య రంగానికి, తెలంగాణ ప్రజలకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము అని అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని, అనుభవాలను "వొడువని ముచ్చట"గా తెలంగాణ ప్రజలకు అందించిన వెంకట్ మరోవైపు ఆర్. విద్యాసాగర్ రావు ఆలోచనలను "నీళ్ల ముచ్చట"గా పుస్తక రూపంలోకి తీసుకొచ్చి ఇద్దరు మహానుభావుల ఆలోచనలను శాశ్వతంగా పదిల పరిచారు. వీరితో పాటు ప్రముఖ సాహితీవేత్త నోముల సత్యనారాయణ వంటి ప్రముఖుల జీవితాలను కూడా గ్రంథస్తం చేశారు. తన జీవితకాలం ఆద్యంతం తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొంపల్లి వెంకట్ గౌడ్ పోషించిన పాత్ర అద్వితీయం అని అన్నారు. తన రచనల ద్వారా బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా అభ్యున్నతి కలగాలన్న ఆలోచన విధానంతో తన సాహిత్య జీవితాన్ని సాగించారు. గౌడన్నల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పి, సర్వాయి పాపన్న చరిత్రను అక్షరబద్ధం చేసి ఈ తరానికి అందించారు. తెలంగాణ తత్వం, ఉద్యమ స్ఫూర్తిని తన కలంలో నింపుకొని ఎన్నో రచనలు చేసిన ఆయన కృషి తెలంగాణ ఉద్యమం గుర్తున్నంత కాలం ప్రజల గుండెల్లో ఉండిపోతుందని నంది శ్రీనివాస్,కొత్త అనిల్ కుమార్, దొమ్మటి శంకర్ ప్రసాద్, గంగుల శ్రీకర్, కాందూరి వేంకటేశ్వర్లు, నీలగిరి అనిత అన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయంలో చోరి

**సూర్య, శంకరపట్నం**

కేశవపట్నం మండలం శంకరపట్నంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడ్డారు. ఆలయంలోని విగ్రహం మెడలో ఉన్న రూ. లక్ష విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. గురువారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రవి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కృషి అమోఘం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసేలా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కృషి అమోఘమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీ కి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియో జకవర్గం అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోరాటం చేసి హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం 15 కోట్లు, జమ్మికుంట అభివృద్ధి కోసం 15 కోట్లు నిధులు మంజూరు చేయించారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సైతం కలిసి విజ్ఞప్తి చేశారని అన్నారు. ఆలస్యంగానైనా నిధులు రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందే రాధిక, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, కుమా రస్వామి, నాయకులు ధనవర్ష రాజు, ప్రతాప కృష్ణ, కల్లేపల్లి రోశెందర్, బత్తుల సమ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణ మూర్తి, డిష్ రమేష్, మధుకర్,దిల్ శ్రీనివాస్,కొలిపాక రమేష్ పాల్గొన్నారు.

## పోత్తూరులో శ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని పొత్తురు గ్రామంలో శ్రీదుర్గాదేవి నవరాత్రోత్సవంలో భాగంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో కొలువుదిరిన శ్రీ దుర్గాదేవి సన్నిధానంలో కుంకుమ పూజ,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో భక్తులు మహిళలు పూజలు నిర్వహించారు.కురుమ సంఘం సభ్యులు, నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## 15 కోట్ల నిధుల మంజూరు పై కాంగ్రెస్ నేతల హర్షం

**సూర్య, జమ్మికుంట**




జమ్మికుంట పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు చిత్ర పటాలకు కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు దేశిని కోటి సుంకరి రమేష్. ఎర్రం సతీష్ రెడ్డి. పరశురాం. సాయిని రవి. మాట్లాడుతూ జూన్ నెలలో ఒడితల ప్రణవ బాబు హుజురాబాద్ జమ్మికుంట పట్టణంలో తక్షణం పరిష్కరించవలసిన సమస్యలను గుర్తించి వాటికి ఎన్ని నిధులు అవసరమో ప్రణాలికను రూపొందించి ముఖ్యమంత్రి సహకారంతో జమ్మికుంట పట్టణానికి 15 కోట్లు నిధులు హుజురాబాద్ పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి .ఎలగందుల సరూప శ్రీహరి. దేశిని రాధా సదానందం. శ్రీపతి నరేష్ .రవి కంటి రాజు. పిట్టల శ్వేత రమేష్. కుదాడి తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్. పంజాల అజయ్. చిన్నింటి నాగేందర్. దొడ్డి సదానందం. మైస రమేష్. పాతకాల రమేష్ .సతీషు ప్రవీణ్ . లింగారావ్ .నరసయ్య.సునీల్ . ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,మంత్రి, ఎమ్మెల్యే, విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య, బోయినపల్లి**



మండలం విలా సాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసారు. సొంత ఇల్లు కల సాకారం అవుతుందన్న ఆనందంతో లబ్ధిదారులు పాలాభిషేకం చేసారు.పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయని పనిని ఈ ప్రజా ప్రభుత్వం చేసిందని,మా కలలను నిజం చేసిందని.జీవితాంతం కాంగ్రెస్ ప్రభుత్వానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి రుణపడి ఉంటాం అని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేపల్లి సతీష్,గ్రామ అధ్యక్షుడు సాగరం కనకయ్య,జూలపల్లి సంపత్ రావ్,దయ్యాల కొమురయ్య,జోగు శంకర్,సాగరం రవి,దమ్మ మల్లిఖార్జున్ ఇళ్ల లబ్ధిదారులు గజ్జెల రాజు,తడక రాజు,పొన్నం శ్రీనివాస్,ముందుగంటి మధుసుధన్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం...

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ అభియాన్ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్యం పోషణ మాసం సందర్భంగా గర్భిణీ,బాలింత, తల్లులందరికి సరైనా పోషకాహారం, సమతుల ఆహారం,ఆకు కూరలు చిరు ధాన్యాలు తీసుకోవాలని అవగాహన కల్పించి, పోషకాహారం అందజేశారు. చిన్న పిల్లల తల్లులుతో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు రమాదేవి, చంద్రకళ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య, జమ్మికుంట**



హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంతో పోరాటం చేసి జమ్మికుంట పట్టణంకు రూ.15 కోట్లు హుజురాబాద్ పట్టణంకు రూ.15 కోట్లు మంజూరు చేయించాడని బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు జమ్మికుంట పట్టణం తరపున సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, రామడుగు రవీందర్ రావు, మరియు వార్డు అధ్యక్షులు పొన్నగంటి సందీప్, పనికారి రమేష్, డీలర్ మొగిలి, మంద రాజేష్, ఎండి సలీం, నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది దీన్ దయాళ్

## - అంత్యోదయ సిద్ధాంతకర్త - ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్**



"కొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, నవజ్వోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి, గొప్ప రచయిత, పాత్రికేయుడు, రాజనీతిజుడు, ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు"అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.ఈరోజు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ "ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించ కూడదనే ఉద్దే శంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యం గా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు.

## వాహిని షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లో వాహిని షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా బంగారు బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది టిటిడి కళ్యాణ మండపంలో ఈ ప్రోగ్రాం కి సుమారు 500 నుండి 600 మహిళలు ఆడపడుచులు పాల్గొనడం జరిగింది. ఇందులో బతుకమ్మ పేరుచే పోటీలు, మహిళలు అమ్మవారి లాగా రెడీ అయి అలంకరణతో రావడం మరియు బతుకమ్మ క్విజ్ పోటీలు మరియు లక్కీ డ్రా ద్వారా బహుమతులు, బతుకమ్మ పాటల పోటీలు వివిధ రకాల ఆటపాటలు పెట్టడం జరిగింది. ఇందులో గెలిచిన వారందరికీ వాహిని షాపింగ్ మాల్ వారి సారీస్ గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. దాదాపు 300 బహుమతులు ఇవ్వడం జరిగింది అలాగే వచ్చిన ప్రతి ఒక్క ఆడపడుచుకు కూడా వాహిని షాపింగ్ మాల్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది.ఇంత గొప్ప కార్యక్రమానికి విజయవంతం చేసిన ప్రతి ఒక్క ఆడపడుచుకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, వాహిని బృందం ప్రవలిక, రోహిణి, సంగీత, హరిణి, కృష్ణవేణి, దివ్య, శ్వేత, ఉమా, మౌనిక తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**



స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల యందు ప్రిన్సిపాల్ ఎ. నిర్మల మొదటగా దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గౌరమ్మకు మొక్కి బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఎ. నిర్మల మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పువ్వులనే దైవంగా భావించి, గౌరమ్మగా మొక్కే గొప్ప సంస్కృతి తెలంగాణాకు మాత్రమే సాధ్యం అన్నారు.ఈ పూల పండుగను ఉద్దేశించి జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డా. జి. వెంకటరాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబించే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలందరూ తీరొక్క పూలను తెచ్చి బతుకమ్మను పేర్చి ఆనందోత్సవాలతో జరుపుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, NSS వాలింటీర్స్,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మందుల నిర్వహణలో ఫార్మసిస్టులదే కీలకపాత్ర

**సూర్య కరీంనగర్**



రోగి సంరక్షణ మందుల నిర్వహణలోఫార్మసిస్టులు కీలకపాత్ర పోషిస్తారని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆయుష్ ఫార్మసిస్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిరిపురం రాజేశ్వర్ అన్నారు.బుధవారం రోజు స్థానిక సివిల్ హాస్పిటల్ యునాని వైద్యశాలలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఫార్మసిస్టులు మాట్లాడుతూ మందులతో పనిచేసే ఆరోగ్య సంరక్షణ ప్రదాత ఫార్మసిస్టులు అని చెప్పారు. సురక్షితమైన, ప్రభావంతమైన ఆరోగ్య సంరక్షణను నిర్ధారించడంలో ఫార్మసిస్టులు అంకితభావంతో పనిచేస్తారని అన్నారు.ఈ సమావేశంలో ఆయుష్ ఫార్మసిస్ట్ కోశాధికారి తాటిపల్లి విజేందర్, యునాని ఫార్మసిస్ట్ మునీర్, అలోపతి ఫార్మసిస్టులు లక్ష్మి, శేషు, ప్రసాద్, యోగశిక్షకులు రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ఈ నెల 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియే షన్ ఆధ్వర్యంలో నిజా మాబాదు జిల్లా ముక్తల్ లో అండర్ 17 విభా గంలో జరగనున్న 35వ సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ ఛాంపియ న్షిప్ పోటీలకుస్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి డి.సాత్విక బాలికల విభాగంలో,10వ తరగతి విద్యార్థి యండి ఇస్మైల్ బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిగన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాలబాలికల ఎంపిక పోటీలలో సాత్విక, ఇస్మైల్ అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్ర స్టాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్,వినోద్ రావు, వి.యు.మం ప్రసాద్,హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత,సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్, వేణు, స్వామి అభినందించారు.

## వైష్ణవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో నాలుగవ రోజైన గురువారం దుర్గాభవానీ అమ్మవారు వైష్ణవి అలంకరణలో గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు, ఆలయ ప్రధానార్చకులు పవనకష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు. చతుష్ష్యుపచార పూజ, చండీహోమం కన్యాసువాసినీ పూజలు జరిగాయి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహోమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు, ఈ పూజల్లో ఆలయ ఫౌం డర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణా చారి, నీరుమల్ల తిరుపతి, మాజీ కార్పోరేటర్లు వంగళ శ్రీదేవి, కొలగాని శ్రీనివాస్, అన్నప్రసాద ట్రస్టు బ్యాధ్యులు రాచమల్ల ప్రసాద్, తౌడుపునూరి వేణుగోపాల్, పల్లెర్ల శ్రీనివాస్, చీకటిమల్ల అశోక్‌కుమార్, పడకంటి వినోద్, అంజనేయులు భక్తులు పాల్గోన్నారు.

## మత్స్య కార్మికులకు రిజర్వేషన్స్ కల్పించాలి

**సూర్య, వీణవంక**

మద్యం దుకాణాలలో మత్స్య కార్మికులకు రిజర్వేషన్ కల్పించాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు ఎల్లవేన సదయ్య ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్య కార్మికులకు కూడా రిజర్వేషన్ కల్పించాలని మత్స్యకార్మిక మంత్రిని కోరారు. మత్స్యశాఖ మంత్రి గౌడ కులస్తులకు మద్యం దుకాణాల టెండర్లలో 15 శాతం రిజర్వేషన్ ఉన్నట్లు, మత్స్యశాఖ టెండర్లలో మత్స్యకారులకు రిజర్వేషన్ ఎందుకు ఉండడం లేదని, దీనిపై దృష్టి సారించాలని అని పేర్కొన్నారు.

## లింగార్చన పూజ

**సూర్య కరీంనగర్**



శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలో భాగంగా గురువారం విద్యానగర్ విజయదుర్గాకాలనీలో జరిగిన లింగార్చన పూజ కార్యక్రమంలో కుటుంబ సామెతంగా ఎన్నమనేని నిహారిక ప్రకాశ్ రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నా ప్రసాద వితరణ కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో బొక్కల మనీషా-సాయి కిరణ్ పటేల్ కుమారుడు చి.జయ్ స్కంద పటేల్, అన్నప్రాసన సందర్భంగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మంది పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ బొక్కల జయరాం పటేల్, లయన్ చింతల కిషన్ పటేల్, లయన్ భట్టు రాజేందర్, రవికంటి కృష్ణ కిషోర్, లయన్ మేచినేని రామేశ్వరరావు, లయన్ రంగు రాజు, లయన్ భాస్కర్ రెడ్డి, లయన్ చీటీ ప్రతాప్ రావు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణాన్ని క్లీన్ చేసిన మున్సిపల్ సిబ్బంది

**సూర్య జమ్మికుంట**




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు ఏక్ దిన్..ఏక్ గంట..ఏక్ సాత్ అనే నినాదంతో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాదీ జమ్మికుంట ఆలయంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో క్లీన్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఆలయం ముందు భాగంలో పేరుకుపోయిన మొక్కలను, ఆలయ ప్రాంగణంలో చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు, యువత పురాతన ఇనోవేటివ్ దేవాలయాలను, స్థలాలను క్లీన్ చేయాలని, చూట్టు పరిసరాలను వర్ష కాలం దృష్ట చెత్త లేకుండా చూసుకోవాలని, ప్రతి నిత్యం వార్డులలో వచ్చే సూపర్ క్యారీ వ్యాన్లకు, ట్రాక్టర్లకు, చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో కొండ చిలువ సంచారం

**సూర్య, వీణవంక**



కొండ చిలువ సంచారంతో ప్రజలు భయభ్రాంత్రులకు గురైన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని పల్లె మీద బుధవారం రాత్రి 11.30ల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా వీణవంక గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చూసి భయభ్రాంతులకు గురయ్యాడు. గ్రామ ప్రజలు, రైతులు రాత్రి వేళల్లో పొలాల వైపు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వహించాలని కోరారు.

## కిట్స్‌లో బతుకమ్మ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ పండుగ వేడుకలను విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కళాశాల ఆవరణలో బతుకమ్మ పండుగ వేడుకలను చేసుకున్నారు.బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్, డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.మన పూర్వీకులు మనకు మంచి సాంప్రదాయాలను ఇచ్చారని, వాటిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల రిజిస్టార్ డాక్టర్ వి.రాజేశ్వర రావు, డాక్టర్ కే. మధులత, డీన్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ కే. రవీంద్ర బాబు, డాక్టర్ అనిల్, యోగేష్ పుండలిక్, గౌరీ పుండలిక్, సుప్రీత, సృజన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేటలో పారిశుధ్యం... అస్తవ్యస్తం...

**- ముందుకెళ్ళని మురుగు - డ్రైనేజీల్లో బ్లీచింగ్ లేదు వీధుల్లో పాగింగ్ లేదు**

**- పేరుకుపోయిన గడ్డి పిచ్చి మొక్కలు - విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు**

**- పర్యవేక్షించని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేటలో పారిశుద్ధం పడకేసింది. డ్రైనేజీలు కంపు కొడుతున్నాయి. గడ్డి పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పేరుకుపోయింది. దింతో పారిశుద్ధ పనులు సక్రమంగా జరగడం లేదనే విమర్శలు వినబడుతున్నాయి. డ్రైనేజీలు సరిగా లేక మురుగు నీరు ముందుకు వెళ్లడం లేదు. నర్మాలకు వెళ్లే ప్రధాన రోడ్డు వెంబడి రెండుగుడులనుండి రోడ్డుకు ఇరువైపులా గడ్డి. చెత్త పిచ్చి మొక్కలు ఎపుగా పెరిగిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధాన





రోడ్డు వెంబడి ఇలా ఉంటే వీధుల్లో ఎలా ఉంటుందో చెప్పానక్కరలేదు.. చెత్తతో దోమలు పందులు కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో విష జ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏ ఇంట్లో చూసినా జ్వర పీడితులే కనబడుతున్నారు. శ్రీరామ్ నగర్ కాలనీలో చెత్త పిచ్చి మొక్కలు పెరిగి ఇండ్లలోకి విష పురుగులు వస్తున్నాయని, డ్రైనేజీ శుభ్రం చేయడం లేదని, ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పిన స్పందించడం లేదని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. బతుకమ్మ దసరా పండుగలు సమీపిస్తున్నందున గ్రామపంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు డ్రైనేజీలు శుభ్రం చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**- అధికారులు తగు చర్యలు చేపట్టాలి**

**పత్తి స్వామి రాజ్, గంభీరావుపేట**



మా కాలనీలో గడ్డి, చెత్త కుప్పలు పేరుకు పోయాయి. డ్రైనేజీ శుభ్రం చేయడం లేదు. దోమలు వృద్ధి చెంది డ్రైనేజీ నుండి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో వ్యాధుల బారిన పడుతున్నాం. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- చందుర్తి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కలెక్టర్ పరిశీలన**

**సూర్య చందుర్తి**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని కట్టలింగంపేట గ్రామాల్లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో ని పోంశెట్టి లక్ష్మీ, కట్టలింగంపేటలో పల్లికొండ మౌనిక, మారుపాక నర్సవ్వ, కొంక సృజన ఇందిరమ్మ Church నిర్మించుకుంటుండగా వారితో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి



ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు దీపావళి లోగా పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళెందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

## "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లోయర్ మానేరు ఆనకట్టపై "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాదంతో పరిశుభ్రత పనుల కార్యక్రమం (శ్రమదానం) నిర్వహించారు. రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది విద్యార్థులు పోలీసులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనకట్టకు ఇరువైపులా గంటపాటు చీపురుతో శుభ్రం చేశారు. చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.



## ఉత్తమ రైతును సన్మానించిన రాష్ట్ర మంత్రులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన రైతు, మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావుకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాదులో గురువారం సీడ్స్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిలు వెంకటేశ్వర్ రావును సన్మానించారు. సుల్తాన్ పూర్‌లో వివిధ కంపెనీలకు చెందిన హైబ్రిడ్, పలు రకాల నాణ్యమైన వరి విత్తనాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించారు. చుట్టూ పక్కల ఉన్న గ్రామాల రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి అధిక పంట దిగుబడులకు కృషి చేశారు. గ్రామంలో విత్తనాలను ఉత్పత్తి చేస్తూనే ఇతర రైతులను ప్రోత్సహిస్తూ సూచనలు, సలహాలను అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. విత్తన ఉత్పత్తిదారునిగా గుర్తించి ఉత్తమ రైతుగా సీడ్స్ మెన్ అసోసియేషన్ ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర మంత్రులు శాలువాలు కప్పి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో శీర్షిక అసోసియేషన్ అధ్యక్షులు జిఎన్‌వి రామకృష్ణ, కార్యదర్శి రఘువాసు, సభ్యులు తానిపర్తి రవీందర్ రావు, వెల్ది తిరుపతి రావు, తదితరులు ఉన్నారు.

# హుజురాబాద్ లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య "క్రెడిట్ వార్"

**- పోటాపోటీగా పాలాభిషేకాలు**

**సూర్య, హుజురాబాద్**

నిధులు మంజూరు చేయించింది మా నాయకుడు అంటే, మా నాయకుడని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్‌లో పోటా పోటీగా ర్యాలీలు, పాలాభిషేకాలు నిర్వహిస్తుండడంతో రెండు పార్టీల మధ్య " క్రెడిట్ వార్ " మొదలైంది. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయలు, జమ్మికుంట మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన 30 కోట్ల రూపాయల నిధులు అసెంబ్లీలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం వల్ల, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరడం వల్ల, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజల కోసం అసెంబ్లీలో నిరంతర పోరాటం చేయడం వల్ల ఈ నిధులు వచ్చాయని బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. పోరాటం చేస్తే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం దమ్మిడి కూడా ఇవ్వదని, అది ప్రజలందరూ గుర్తించారని, అందుకే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో బయట ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం వల్లనే ఈ నిధులు మంజూరయ్యాయని చెప్తున్నారు. హుజురాబాద్, జమ్మికుంట



లలో గులాబీ తమ్ముళ్లు పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు, జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లను కోరడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం వల్లనే 30 కోట్ల నిధులు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. అధికారంలో ఉన్న తమ పార్టీ పట్టణాల అభివృద్ధి కోసం ప్రణవ్ బాబు చొరవతోనే 30 కోట్లు వచ్చాయని ర్యాలీ తీసి పాలాభిషేకం నిర్వహిం చారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో తమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ప్రజలు సంతోషిస్తుండగా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నాయకులు మాత్రం నిధుల మంజూరి "క్రెడిట్ "తమ నాయకుడికే చెందుతుందని, తమకే ప్రజల అభివృద్ధి అంటే ఇష్టమని, తమనే ప్రజలు విశ్వసిస్తారని అంటున్నారు. ప్రాంత అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పార్టీలకతీతంగా నిజాయితీగా స్వాగతించాల్సిన రాజకీయ పార్టీల నాయకులు ప్రజల వద్ద తమ పార్టీ క్రెడిట్ కోసం పోటాపోటీగా పాలాభిషేకాలు, ర్యాలీలు చేయడం చూసి విస్తుపోతున్నారు. ఏది ఏమైనా హుజురాబాద్‌లో నిధుల మంజూరి విషయంలో క్రెడిట్ కోసం రాజకీయాలు వేడెక్కాయని చెప్పవచ్చు.

# గని ప్రమాద ఘటనల్లో కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన వారసులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులు

## -డిప్యూటీ సీఎల్సీ సమక్షంలో గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి యాజమాన్యం ఒప్పందం

**సూర్య, సెంటినరీ కాలనీ**

గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ విషయంపై గురువారం హైదరాబాద్ విద్యానగర్ లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు, సింగరేణి యాజమాన్యానికి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్ గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటిఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. వీరితో పాటు ఇతర డిగ్రీలు కలిగిన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టుల్లో నియామకం కల్పించాలని సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన విజ్ఞప్తిపై జూన్ 27 వ తేదీన



జరిగిన డైరెక్టర్ (పా) స్థాయి 51 వ నిర్మాణాత్మక సమావేశంలో చర్చించడం జరిగింది. సంస్థ సీఎండీ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు 2025 సెప్టెంబర్ 5న సింగరేణి ప్రధాన కార్యాలయం లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత యూనియన్ ప్రతినిధులు, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో మరోమారు చర్చల అనంతరం త్రైపాక్షిక ఒప్పందానికి అంగీకరించడంతో గురువారం తాజా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) విశ్వ భూషణ్ , సింగరేణి తరఫున డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు, జిఎం(యూజి మైన్స్) వై.రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామ రెడ్డి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం (ఎంఎస్) రవి బొజ్జా, గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎం.రంగయ్య, కె.వీరభద్రయ్య, ఎం.సమ్మయ్య, మద్దీ ఎల్లయ్య, వై.వి.రావు పాల్గొన్నారు .

**ఒప్పంద విశేషాలు :-**

గని ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే ఏదైనా ఇతర డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రేడ్-3 క్లర్క్ పోస్టు కు అర్హులు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరి కోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుంది. పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టులో నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కానీ వారసులకు జనరల్ అసిస్టెంట్(కేటగిరీ-1) గా ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థినులతో పాటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడి కనువిందు చేశారు. వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ లు కొద్ది సేపు బతుకమ్మ ఆడి విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచ్ లకు చెందిన ఉద్యోగులు, విద్యార్థినులు, హౌస్ కీపింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి పేరు కోల్ ఇండియా స్థాయిలో వినిపించాలి

**-జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం కమ్యూనిటీ హాల్, సి.ఇ.ఆర్ క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1,2, రామగుండం 3 -భూపాల పల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్వోటు జిఎంలు బండి నారాయణ, బి.వి. సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-జీఎంలు నరేంద్ర, కొలిపాక, ఎస్వోటు జిఎం రాముడు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామ గుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఆర్జీ-2 ఎస్వోటు జిఎం రాముడు అన్నారు.రామగుండం-3 , అడ్రియాల ప్రాజెక్ట్, ఆర్జీ-2 ఏరియాలోని జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవాలో భాగంగా గురువారం ప్రత్యేకంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" అనే కార్యక్రమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఆర్జీ-2 ఎస్వోటు జిఎం రాముడు ముఖ్య అతిథులుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 02వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆర్జీ-3 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి.సత్యనారాయణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజిఎం బి. రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్జీ-2 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ అధికారి సురేష్ బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, వంశీధర్, సివిల్ ఎస్ఈ ప్రతాపరాజు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై యూత్ కాంగ్రెస్ అవగాహన కార్యక్రమం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో 237, 239 బూత్ లలో ఓటుచోరీ నిరోధక అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత ను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యం కాపాడుకోవడంలో ఓటు అత్యంత విలువైనదని,ఓటు దొంగిలించే చర్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్రజాస్వామ్యం బలపర్చడంలో యువత ముందుండాలని అన్నారు.ఈకార్యక్రమంలో సురేందర్ రెడ్డి, నిత్యానందం, సందీప్, సృజన్, జలంధర్, శ్రీనివాస్, జనార్ధన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. బతుకమ్మల సీజన్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ యాసలో పాటలు పాడారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బతుకమ్మకు పూజలు చేసి బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల భారతి, ఇందిరా, శైలజ, శ్యామల, శ్రీలత, కృష్ణవేణి, మల్లీశ్వరి, పుష్పలత, కృష్ణవేణి, పుష్పలత, హేమలత, శ్రీలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గౌడ సంఘం కమిటీ ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. గురువారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం అయ్యా రు. నూతన అధ్యక్షుడిగా నగునూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర సత్తయ్య, కోశాధికారిగా కెక్కర్ల మోహన్, కార్యదర్శిగా ముక్కెర కొమురయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శంకర్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సతీష్ ముక్కెర సతీష్, పబ్బా మొగిలి, దాసరి రవి ఎన్నికైనారు. గౌడ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కెక్కర్ల రాములు,ముక్కెర ఓదెలు,జంగేటి కుమార్, కెక్కర్ల రమేష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య,మోత్కూరి శ్రీనివాస్, జంగేటి సత్తయ్య, ముక్కెర కిష్టస్వామి, కెక్కర్ల సారయ్య,ముక్కెర చిన్న,తాండ్ర లక్ష్మీ రాజాం,వడ్లకొండ తిరుపతి, ముక్కెర హరీష్ పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిట్నేని యశోదమ్మ కుటుంబ సభ్యులను కోరుట్ల మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కే విద్యాసాగర్ రావు వరమర్శించారు. గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రామ్ మనోహర్ రావు, అశోక్ రావు, వినాయక రావు, రామేశ్వర రావు, వేణు, రావు లను పరమర్శించి ఓదార్చారు. పార్టీ నాయకులు సిహెచ్ శైలజ, జగన్ రావు, వి గంగా పోచాలు, పుల్లూరు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టియుడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టియుడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపే దలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షుడు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుండ్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ ,ఎండి అఫ్రోజ్,బాసెట్టి హరీష్ ,విజ యసాగర్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఆలయాల్లో హుండీల దొంగ అరెస్ట్

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలంలోని గోపాలరావు పేట శ్రీ వెంకటేశ్వర ఆలయం, నంది మేడారంలోని అమరేశ్వర ఆలయం, హనుమాన్ ఆలయల్లో కొన్ని రోజుల క్రితం హుండీలు పగులగొట్టి నగతు ఎత్తుకెళ్లారు. అలాగే లక్ష్మి నరసింహ్మా స్వామి ఆలయంలో హుండని పగులకొట్టెందుకు దొంగలు ప్రయత్నించారు. పోలీసులు ఒకవైపు నిఘా ఉన్న మండలంలో దొంగత నాలు సవాలుగా మారాయి.ఈ దొంగతనలపై నిఘాపెంచిన ధర్మారం పోలీసులు గురువారం సాయంపేట గ్రామానికి చెందిన కూకట్ల సదానందం(35)ను అదుపులోకి తీసుకుని విచారించగా ధర్మారం మండలంతో పాటు సుల్తానాబాద్. పోత్క పెల్లి. మండలాల్లో ఆలయాల్లో హుండీలు పగులకొట్టి దొంగతనాలకు పాల్పడుతున్నాడని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ధర్మారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

సూర్య
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

# వ్యక్తి నిర్మాణం,హిందూ ధర్మ పరిరక్షణే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం

**- జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు.**

**సూర్య, రాయికల్**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి సందర్భంగా మండలం లోని రామాజీపేట్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో గల రెడ్డీస్ పంక్షన్ హాల్ ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొం డ నాగరాజు మాట్లాడుతూ సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నా రు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగా లతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు “పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామర సత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్ర లో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాతఅయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యం చేశారని,తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు .సేవా,సామాజిక,సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్. ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదా యాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిలేని ఎర్రరెడ్డి మాట్లాడుతూ హిందువులం దరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనా తన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్. ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని,సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్,ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య,మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్,మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్,ఖండ సహవ్యవస్థా ప్రముఖ్ అంబల్ల శివ, బోయిని నరేందర్, వట్టిమల్ల శ్రీనివాస్, కట్ట రాము, ఆర్మూరి నరేందర్, ఎనుగంటి నాగరాజు, కంటె భూమేష్, శ్రీనివాస్, మల్లారెడ్డి,గంగారెడ్డి, రాజరెడ్డి,స్వామి రెడ్డి, రవిందర్ రెడ్డి,సత్యం రెడ్డి, భూమరెడ్డి,గడ్డం అజయ్,రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

**- పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా**

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న దాదాపు 1600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డికి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మాదిరి గానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ ప్రతిపా దనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి అని వారు

## డబుల్ బెడ్ రూంలను పంపిణీ చేసేలా ఎమ్మెల్యే కృషి చేయాలి

**- సామాజిక ఉద్యమ కారుడు సావనపల్లి రాకేష్**

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను నిరుపేదలకు వెంటనే పంపిణీ చేసేందుకు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కృషి చేయాలని సామాజిక ఉద్యమ కారుడుసావనపెల్లి రాకేష్ పేర్కొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లంతకుంట పేరుకే పెద్ద మండలం అభివృద్ధిలో శూన్యమన్నారు.ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మండలం అభివృద్ధి చేయడం లో విఫలమైతున్నరన్నారు.అధికార పార్టీ నాయకులు వ్యక్తిగత స్వార్థ రాజకీయాలకు బానిసలుగా మారుతూ ప్రజా సమస్యలను విస్మరిం చడం సరైంది కాదన్నారు,రానున్న రోజుల్లో స్వార్థ రాజకీయ నాయకులను ప్రజలు నమ్మి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు,డబల్ బెడ్ రూమ్ ఇళ్లను దసరా పండగ కానుకగా లబ్ధిదారులకు వెంటనే పంపిణి చేసి మండల అభివృద్ధికి కృషి చేయాలనీ డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున లబ్ధిదారులను, ప్రజలను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చిరించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య సుల్తానాబాద్**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబించే పూల పండుగ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలను జడ్జి దుర్గం గణేశ్ ప్రారం భించారు. మహిళా న్యాయవాదులు. కోర్టు మహిళా సిబ్బంది పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలు వివిధ రూపాలలో తయారుచేసి బతుకమ్మ లతో ఆడుతూ పాడారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ పూలతో దేవుళ్లను పూజించే సంస్కృతి తో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజిస్తారని అన్నారు. మహిళలకు బతు కమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమ య్య, ఏజీపీ దూడం ఆంజనేయులు , న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాడూరి ఆంజనేయులు, పదాల శ్రీరా ములు, ఆకారపు సరోత్తం రెడ్డి, ఓడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవు నూరి సత్యనారాయణ, స్నేహ, సువర్ణ, సుష్మ, సుజాత, ఫర్హానా, భారతి, హారిక, మౌనిక, మహిళలు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డే ఉత్సవాల విజయవంతం చేయాలి

**-సేవా అధ్యక్షురాలు బండి వనజవెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని సిఈఆర్ క్లబ్ లో ఈ నెల 27వ తేదీన నిర్వహించే ఫ్యామిలీ డే ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవా అధ్యక్షురాలు బండి వనజవెంకట య్య అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ నెల 27వ తేదీన సిఈఆర్ క్లబ్ లో నిర్వహించనున్న 'ఫ్యామిలీ డే సెలబ్రేషన్స్' ను పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సేవా అధ్య క్షురాలు బండి వనజవెంకటయ్య సేవా సమితి సభ్యులతో సన్నాహక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవ అధ్యక్షురాలు బండి వనజవెం కటయ్య మాట్లాడుతూ ఫ్యామిలీ డే ఉత్సవాల సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. బతుకమ్మలతో ఆట పాటలలో ఉత్సా హంగా పాల్గొనాలని, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా రంగు రం గుల పూలతో సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చాలని సూచించారు. ఆర్జీ-2 ఏరియా లోని వివిధ కాలనీల్లో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యో గులందరినీ ఈ ఉత్సవం లో కుటుంబ సమేతంగా పాల్గొనేలా ప్రోత్సాహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, వివిధ కోర్సుల ఫ్యాకల్టీలు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళి

**సూర్య గంభీరావుపేట**



కార్యకర్తకు మార్గదర్శకంగా, దేశసే వయే జీవిత లక్ష్యంగా వ్యక్తిగత ప్రయో జనాల బదులు దేశ సమాజ సేవకే ప్రాధాన్యమిచ్చిన గొప్ప వ్యక్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ అన్నారు. గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పండిత్ దీన్ దయాల్ అట్టడుగు స్థాయిలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని జనసంఘ్ పార్టీని స్థాపించారని, ఆయన జయంతి సందర్భంగా అంత్యో దయ దివస్ జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్,నాయకులు నాగరాజ్ గౌడ్ సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ శ్రీనివాస్ చారి దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బంగారు ఆ”నంది”ని..!

**- అథ్లెటిక్స్ లో అండర్- 16 సం, ల విభాగంలో...**

**-600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్...**

**-గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో సౌత్ ఇండియా అథ్లెటిక్స్ పోటీలు..**

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు నాగార్జున యూనివర్సిటీ లో ఈ నెల 24 న అథ్లెటిక్స్ సౌత్ ఇండియా అండర్ - 16 విభాగంలో 600 మీటర్లలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనందిని అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన “గోల్డ్ మెడల్” సాధించింది. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నల్లవెల్లి భారతి - శంకర్ ల కుమార్తె. 2019 నుండి వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ - 12, 14, 16 విభాగాల్లో పాల్గొని ఎన్నో మెడల్స్ సాధించింది ఆనందిని. ఈ సందర్భంగా ఆనందిని కోచ్ సుబ్బారావు, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి లతో పాటు గ్రామ పెద్దలు అభినందించారు.

## గాలిపల్లి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక.

**సూర్య, ఇల్లంతకుంట.**




మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు మేకల పావని, ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలుర విభాగంలో 10 వ, తరగతి చదువుతున్న బుర్ర హర్షవర్ధన్, సుధగోని అఖిల్, చక్రాల వినయ్, బాలికల విభాగంలో కేశవేని అన్విత, ఎంద్ర సంజనలు ఎంపికయ్యారు. ఈ నెల 18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచిన విద్యార్థులు (గురువారం) నుండీ 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఈతరం యువజన సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గోవికారి నరేష్, ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్, నాయకులు, గ్రామస్థులు అభినందించారు.

## ప్రణవ్ బాబుతోనే హుజురాబాద్ అభివృద్ధి సాధ్యం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవ ర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు తోనే సాధ్య మని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఎం, మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు, పొన్నం, ప్రణవ్ బాబుల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు 30 కోట్ల రూపాయలు ప్రణవ్ బాబు సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. 3 ఏళ్లు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న సమయంలో కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకురాలేదని, ఇప్పుడు తీసుకొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు 'మోడల్ స్కూల్' విద్యార్థినిల ఎంపిక.

**సూర్య, ఇల్లంతకుంట**




కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట మాడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల)విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జీ గంగాధర్ , ఫిజికల్ డైరెక్టర్ మామిడి శ్రీనివాస్ లు గురువారం ప్రకటనలో తెలిపారు. బాలికల విభాగంలో 10వ తరగతి చదువుతున్న కే శ్రీనిజ(వల్లంపట్ల),ఎం నిత్య(సోమారంపేట), పి వైష్ణవి(సిరికొండ)లు ఎంపికైనట్లు వారుతెలిపారు. ఈ నెల 18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల లో అత్యంత ప్రతిభ కనబరచి, ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రం లో జరుగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపిపారు. ఎంపికైయిన విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్ పర్సన్ గాదే పద్మ, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# సంఘటిత హిందూ సమాజంతోనే దేశాభివృద్ధి

**- ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయి కృష్ణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సంఘటిత హిందూ సమాజం తోనే దేశాభివృద్ధి జరుగుతుందని దీనికోసమే ఆర్‌ఎస్‌ఎస్ గత 100 సంవత్సరాలుగా కృషి చేస్తుందని ఆర్‌ఎస్ ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ సాయి కృష్ణ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ విద్యానగర్ బస్తీ ఆధ్వర్యంలో గురువారం విజయదశమి ఉత్సవాన్ని స్థానిక రామాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డా. మృదుల వేణుగోపాల్ రెడ్డి హాజరవగా ప్రధాన వక్తగా సాయికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 సంవత్సరం విజయదశమి రోజున నాగపూర్‌లో డా. హెడ్గేవార్ ఆర్ ఎస్ ఎస్ ను కేవలం కొద్దిమంది పిల్లలతో ప్రారంభించారన్నారు. ఎన్నో ఇబ్బందులు, నిర్బంధాలను ఎదురించి ఈ వంద



సంవత్సరాల కాలంలో సంఘం ఎన్నో విజయాలు సాధించిందని, సంఘటిత హిందూ సమాజం కోసం నిత్య శాఖ ద్వారా కృషి చేస్తుందని వివరించారు. మన దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని, దురదృష్టవశాత్తు మన దేశం లోని కొంతమంది వ్యక్తులు విదేశీ శక్తుల కు వత్తాసు పలుకుతున్నారని వారిపట్ల మనం అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశం పట్ల, సంస్కృతి పట్ల దేశప్రజల్లో భక్తి భావం పెంపొందించాలన్నారు. అతి విశిష్టమైన మన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలని, అన్నికులాల మధ్య సామరస్య భావనను పెంపొందించుకోవాలని, పర్యావరణం ను పరిరక్షించుకోవాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు జీవితం లో స్వదేశీ భావనను పెంపొందించుకోవాలని, వ్యక్తిగతంగా, సామూహికంగా పౌర విధులను పాటించడం ద్వారా దేశంలో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నియమాలను పాటించాలని కోరారు. సమాజం కోసం ప్రతి ఒక్కరూ సమయం ఇవ్వాలని కోరారు. విజయదశమి ఉత్సవం లో భాగంగా శస్త్ర పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు శ్రీహరి, కొలిచాల రవీందర్, శంకర్, మధుకర్, రమేష్, మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, ఆర్వ లక్మి, పురుషోత్తం రావు, వెంకట్ రావు, కృష్ణ పాల్గొన్నారు.

# స్టేట్ ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డు 2025 వరల్డ్ రివార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాడ్ సర్టిఫికెట్ అందుకున్న తాహిర్ పాషా

**సూర్య జూలపల్లి**

భారతదేశంలో ఒక ప్రతిష్టాత్మకమైన అత్యున్నత అవార్డుస్టేట్ ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డు 2025 ఇంటరాక్టివ్ ఫోరమ్ ఆఫ్ ఇండియన్ ఎకానమీ అనే సంస్థ ఈ అవార్డులను అంతరా జ తీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తుంది. సామాజిక సేవ, కమ్యూనిటీ అభివృద్ధి, విద్య, ఆరోగ్య సంరక్షణ, నైతిక విలువలను ప్రోత్సహించిన వారిని ఈ అవార్డుతో సత్కరిస్తారు. తెలంగాణ రాష్ట్రం నుండి జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ తాహిర్ పాషా న్యూలియో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, (ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ )గత పది సంవత్సరాల నుండి ఫౌండేషన్ తరపున మహిళలు, పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి అత్యుత్తమ సహకారం అందించినందుకు రాష్ట్రం నుండి ఈ సంవత్సరం అవార్డు అందుకున్న ఏకైక వ్యక్తిగా రికార్డ్ సృష్టించారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని భారత్



మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ ఆక్టివిస్ట్ సిల్వర్ జూబ్లీ నిర్వహిస్తున్న యువ జాతీయ సమ్మేళనం 2025 (సెప్టెంబర్ 21 నుండి 24 వరకు) వేడుకలలో భారత దేశ స్థాయిలలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక సేవకులకు జాతీయ స్థాయి లో అవార్డులు అందించగా తెలంగాణ రాష్ట్రం నుండి మహమ్మద్ తాహిర్ పాషాకు స్టేట్ ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డు 2025 జ్ఞానా నంద మహారాజ అందించారు. అలాగే హర్యానా లో వరల్డ్ రివార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాడ్ సర్టిఫికెట్ తో పాటు 10000 రూపాయల క్యాష్ రివార్డ్ ,మెమెంటోను గీతా మాన్షి,నిఫా చైర్మెన్ ప్రీత్ పాల్ సింగ్ పన్ను, జాతీయ అధ్యక్షురాలు అశ్వినీ శెట్టి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ వేడుకలలో తెలంగాణ వివిధ జిల్లాలకు చెందిన 66 మంది యువతీ యువకులు జిల్లా అవార్డులు అందుకొన్నారు. ఈ వేడుకలలో హర్యానా శాసన సభ స్పీకర్ హర్విందర్ సింగ్, రచయిత శివ కేరా, జపాన్, మారిషస్, రష్యాకు చెందిన ప్రతినిధులు, సామాజిక సేవకులు పాల్గొన్నారని తెలిపారు.



## పట్టు సాగు సిరుల పంట

**- పట్టు పరిశ్రమల సంయుక్త సంచాలకులు ఎం.లత**
**- పట్టు గూళ్లకు మార్కెట్‌లో డిమాండ్ - ఏడాదికి పదిసార్లు దిగుబడి**
**- సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం**

**సూర్య జూలపల్లి**



పట్టు పురుగుల పెంపకం (సెరికల్చర్) తక్కువ పెట్టుబడితో, తక్కువ శ్రమతో, తక్కువ సమయంలో అధిక లాభాలను పొందటానికి అవకాశం కల్పిస్తుంది. సంప్రదాయ వ్యవసాయంతో పోలిస్తే ఇది లాభదాయకమని, చిన్న, సన్నకారు రైతులకు అనువైనదని, ప్రభుత్వం కూడా మల్బరీ మొక్కలు, షెడ్డు నిర్మాణం, ఇతర పరికరాలకు సబ్సిడీలు అందిస్తూ పట్టు పరిశ్రమను ప్రోత్సహిస్తోంది. సరైన సాంకేతిక పద్ధతులను పాటిస్తూ, నాణ్యమైన పట్టు గూళ్లను సాధిస్తే నెలకు రూ. లక్షల్లో ఆదాయం పొందవచ్చని పట్టు పరిశ్రమల సంయుక్త సంచాలకులు లత తెలిపారు. ఆరుగాలం కష్టపడి అనేక పంటలు వేస్తే చేతికి వచ్చేదా కానమ్మకం లేదు. సుదీర్ఘ కాలం పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే వచ్చే లాభాలు అంతంతే. పంట చేతికి రావడం ఒక ఎత్తయితే దాన్ని అమ్మడం మరో సవాలు. కానీ పట్టు పురుగుల పెంపకం ఇందుకు భిన్నంగా ఉంటుంది. గురువారం మండలంలోని పెద్దాపూర్ రైతు పెసరు సూరమ్మ వ్యవసాయ క్షేత్రంలో మల్బరీ పంట సాగు చేయడానికి నిర్మించిన రెరింగ్ షెడ్ పట్టు పరిశ్రమల సంయుక్త సంచాలకులు లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టు పురుగుల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, షెడ్డు నిర్మాణం, మల్బరీ మొక్కలు, ఇతర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందన్నారు. పట్టుపురుగుల సాగుతో ఎకరాకు ఏడాదికి రూ.2 లక్షల ఆదాయం పొందవచ్చన్నారు. పట్టు సాగుపై ఆసక్తి ఉన్న రైతులు జిల్లా సెరికల్చర్ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ములుగు ప్రాంతీయ పట్టు పరిశోదనా కేంద్రం డా. వినోద్ కుమార్ యాదవ్, డా. రాఘవేందర్ పెద్దపల్లి జిల్లా పట్టు పరిశ్రమ అధికారి తిరుపతి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి ఏడి సిద్దిపేట ,దాస్, తార, హెచ్‌ఈఓ మహేష్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ kహరీష్ మండల రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్ గెలుపు

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించి గురువారం నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో అనూహ్యంగా బిఎంఎస్ విజయకేతనం ఎగురవేసింది. దీంతో ఇక్కడ బలమైన కార్మిక సంఘమైన అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్ టీయుసీకి చుక్కెదురైంది. పెద్దగా ఓటు బ్యాంకు లేని బీఎంఎస్ యూనియన్ ఈసారి అన్యూహంగా విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో బీఎంఎస్ కు 102 ఓట్లు రాగా ఐఎన్ టీయుసికి 94 ఓట్లు పోలయ్యాయి. సీఐటీయూ 12 ఓట్లకు పరిమితమైంది. ఎన్‌టీపీసీలో గతంలో ఉద్యోగిగా పనిచేసి.. బీఎంఎస్ కు నాయకత్వం వహించిన వడ్డేపల్లి రామచందర్ ప్రస్తుతం జాతీయ ఎస్సీ



కమిషన్ సభ్యులుగా కొనసాగుతుండడంతో బిఎంఎస్ ను గెలుపు వరించింది. ఎట్టకేలకు 35 సంవత్సరాల తర్వాత బీఎంఎస్ రామగుండం ఎన్‌టీపీసీలో విజయకేతనం ఎగురవేయడంతో కాషాయం శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఎన్‌టీపీసీలో జూనియర్ కార్మికులుగా పనిచేస్తున్న ఉద్యోగులు బీఎంఎస్ కు అనుకూలంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.

## శ్రీ ఆది వరాహ స్వామి హుండీ లెక్కింపు

**- ఆదాయం రూ.7.61 లక్షలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. హుండీ లెక్కింపు చేయగా రూ. 7,61,764/- ఆదాయం వచ్చింది. 26-3-2025 ఉగాది పర్వదినం నుంచి 25-9-2025 వరాహస్వామి జయంతి ఉత్సవాలకు కలుపుకొని ఆరు నెలలు కలుపుకొని హుండీ లెక్కింపు జరిపారు. హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ, కార్య నిర్వాహణాధికారి కొసన కాంతారెడ్డి, కమాన్ పూర్ పోలీస్ శాఖ సిబ్బంది, శ్రీ లక్ష్మీ నరసింహ సేవ ట్రస్ట్ కార్యదర్శి ప్రేమలత, సభ్యులు, భక్తులు, ఆలయ అర్చక సిబ్బంది మధ్యలో జరిగింది.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**



బిజెపి సిద్ధాంత కర్త పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు గురువారం హుజూరాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అ. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యక్రమ కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, నాయకులు నరాల రాజశేఖర్, యాంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, మహమ్మద్ అజార్, నాంపల్లి సుమన్, తూర్పాటి రాజశేఖర్, సురేష్, పర్థం అనిల్ పాల్గొన్నారు.

## దుర్గా మాతలకు రూ.17 వేల విరాళం ఇచ్చిన బోనాల

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మాజీ ఎంపిటిసి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పలు దుర్గామాతలను గురువారం దర్శించుకున్నారు. బాపూజీ నగర్, కిష్టంపల్లెలో గల దుర్గామాత లకు రూ.17 వేల నగదు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో భవానీ మాత దీక్ష భక్తులు, సంబంధిత యూత్ అధ్యక్షులు, యూత్ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## అడ్రియాల గని పై దుర్గామాత పూజలలో జీఎం దంపతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిపై శక్తి మాత ఆలయంలో పూజ కార్యక్రమంలో ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వర రావు-వెంకటలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. అడ్రియాల గనిని, ఉద్యోగులను చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కొడెం. జనార్ధన్, మేనేజర్ సునీల్, ఆలయ కమిటీ సభ్యులు ఇప్ప. గంగాధర్, వీవీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళాశాల ఉపన్యాసకుల, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

**సూర్య,రాయికల్**

రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపన్యాసకుల, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాల మేరకు కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల విద్య సంబంధిత అంశాలపై తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందని, తల్లిదండ్రులు అందరూ తప్పకుండా హాజరై, తమ పిల్లల చదువుల గూర్చి ప్రిన్సిపాల్, ఉపన్యాసకులతో వివరాలు తెలుసుకొని, కళాశాల, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఇట్టి సమావేశం ఉదయం 10గంటల 30 నిమిషాలకు కళాశాల ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## వంతెనలో ఇరుక్కున్న బండరాళ్ళ తొలగింపుకు కృషి...

**- లో లెవెల్ వంతెనను పరిశీలించిన న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**



ఎగువ మానేరు వద్దలో లెవెల్ వంతెనలో ఇరుక్కున్న బండరాలను తొలగించేందుకు కృషి చేస్తానని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు వద్ద లో లెవెల్ వంతెనలో భారీ వర్షాలకు ఎగువ మానేరు ఉధృతంగా ప్రవహించటంతో పెద్దపెద్ద బండ రాళ్లు లో లెవెల్ వంతెనలో ఇరుక్కుపోయాయి. దీంతో చిన్నపాటి వర్షానికి మత్తడి దుంకడంతో వరద నీరు వెళ్లడానికి బండరాల్లు అడ్డంకిగా మారడంతో లో లెవెల్ వంతెన పైనుండి నీటి ప్రవాహం వెళ్లడంతో రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కామారెడ్డి సిద్దిపేట దుబ్బాక ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు చెందుతున్నారని స్థానిక నాయకులు కొండూరు దృష్టికి తీసుకురావడంతో గురువారం మానేరు వద్ద లో లెవెల్ వంతెన నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి బండరాల్లను తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ నాయకులు ధ్యాన బోయిన రాజేందర్, ఎగదండి స్వామి, అగతి రాజు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు రిజర్వేషన్లు ఖరారు

**- నేడు నోటిఫికేషన్ విడుదల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎక్సైజ్ సూపరిం టెండెంట్ పి.శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తయింది. జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గాను 17 దుకాణాలు గీత కార్మికులకు, 9 మద్యం దుకాణాలు ఎస్సీ కేటగిరీకి రిజర్వ్ చేశారు. 94 దుకాణాల్లో ఏయే దుకా ణాలు గీత కార్మికులకు, ఎస్సీలకు రిజర్వ్ చేయాలో డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో మద్యం దుకాణాల నిర్వహణదారుల ప్రస్తుత కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ 30 న ముగియనుంది. డిసెంబరు 1, 2025 నూతన టెండర్లు దారులను ఖరారు చేసేందుకు శుక్రవారం నోటిఫి కేషన్ విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, సిఐలు జి.రాము ఎస్.అశోక్, ఎస్.బాబా, ఎస్ఐలు మహమ్మద్ ఇషాఖ్ పాషా, విజయ్ ఎక్సైజ్ సిబ్బంది అనిల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత కడారికి కన్నీటి వీడ్కోలు

**సూర్య తంగళ్లపల్లి**

మావోయిస్టు పార్టీ అగ్రనేత పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస(69) చత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్కౌంటర్లో మరణించగా మృత దేహం గోపాలరావుపల్లి గ్రామంలో తన స్వగృహానికి కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విప్లవ అభిమానులు హాజరయ్యారు. కడారి సత్యనారాయణ రెడ్డి కి చివరిసారి వీడ్కోలు పలికి నివాళులు అర్పించడానికి విరసం కార్యదర్శి పాణి,ప్రజా సంఘాల నాయకులు గాదే ఇన్నయ్య, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు, అమరవీరుల బంధు మిత్రుల కమిటీ నాయకురాలు పద్మ, కోస బ్యాచ్ మేట్ టీఎన్జీవో మాజీ అధ్యక్షులు,బేవరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవి ప్రసాద్, బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కలమండలి కళాకారులు విప్లవ పాటలు తో గోపాలరావు పల్లెలో మారుమోగాయి. గ్రామస్తులు కడారికి గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. కడారి చిన్ననాటి మిత్రులు 45 సంవత్సరాలుగా ఊరికి కుటుంబానికి దూరంగా ఉన్నారని అన్నారు.

## పాల ఉత్పత్తులను పెంచి పాడి రైతులకు మేలు చేయాలన్నదే సంస్థ లక్ష్యం...

**- కరీంనగర్ డెయిరీ ప్రైవేట్ సంస్థ కాదు-లక్ష పాడి రైతుల సంస్థ**

**- మెడిక్లెమ్ పాలసీని అమలు చేసేందుకు త్వరలో ప్రణాళికలు**

**- 14వ సర్వసభ్య సమావేశం సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు**

**సూర్య కరీంనగర్**



పాల ఉత్పత్తులను మరింత పెంచి పాడి రైతులకు మేలు చేయాలన్నదే కరీంనగర్ డెయిరీ సంస్థ లక్ష్యమని ఆ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర రావు తెలిపారు. గురువారం కరీంనగర్ డెయిరీలో 14వ సర్వసభ్య సమావేశం నిర్వహించిన సందర్భంగా చైర్మన్ రాజేశ్వర్ రావు మీడియాతో మాట్లాడారు. పాల ఉత్పత్తి దారులకు, వినియోగదారులకు, కరీంనగర్ డెయిరీ అభిమానులకు,ప్రజలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు. సర్వసభ్య సమావేశంలో లాభనష్టాల ఆమోదం కోసం బుక్స్ ద్వారా సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. సభ్యులు చేసిన పలు సూచనలు,సలహాల మేరకు పాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు, ఉద్యోగస్తులకు మెడిక్లెమ్ పాలసీని అమలు చెయడమే లక్ష్యంగా సాధ్య, అసాధ్యాలపై పాలకవర్గ సభ్యులతో చర్చిస్తామన్నారు. సంస్థ లాభాల బాటలో నడిచేందుకు ఎక్కువ పాల ఉత్పత్తులను అమ్మకాలు చేయడం,ఎక్కువ మొత్తంలో పార్లర్లను,డెయిరీలను, షాపులను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పాడి రైతులకు మేలు చేయాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కరీంనగర్ డెయిరీ ప్రైవేట్ కంపెనీ కాదని,లక్ష పాడి రైతుల సంస్థ అని పేర్కొన్నారు. లక్ష పాడి రైతుల సంస్థలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన పాల పదార్థాలను వినియోగదారులు కొనుగోలు కొనుగోలు చేసి రైతులను ఆదుకున్న వాళ్లు అవుతారని, రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసినట్లు అవుతుందని చైర్మన్ రాజేశ్వరరావు కోరారు.

## పోగొట్టుకున్న ఫోను అప్పగింత

**సూర్య కరీంనగర్**



రాకేష్ అనే వ్యక్తి తన ఫోన్ ను బొమ్మకల్‌లో పోగొట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫోన్ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఆదిలాబాద్‌లో ఉన్నదని కనుక్కొని రికవరీ చేయడం జరిగింది. బుధవారం నాడు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్‌ని సంబంధిత యజమాని అయిన రాకేష్ కు అప్పగించారు. ఇట్టి ఫోన్ను రికవరీ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి అభినందించారు.

## మిత్రా యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద్

**సూర్య కరీంనగర్**



విద్యానగర్ మిత్ర యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అంగరం గ వైభవంగా నిర్వ హించడం జరుగు తుంది నాలుగవ రోజు కాత్యాయని దేవి రూపంలో దర్శనమిచ్చింది. సాయంకాలం మిత్రా యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద్ కార్యక్రమం జరుపబడింది ఈ కార్యక్ర మంలో మిత్ర యూత్ కమిటీ సభ్యులు,భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతంకై ప్రాణాలర్పించిన యోధుడు దీన్ దయాల్

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

**సూర్య వేములవాడ**

వేములవాడ భారతీ య జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం దీన్ దయాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకన్న, జవ్వాజి శేఖర్, అన్నం నరసయ్య, గుడిసె మనోజ్, నేరెళ్ల సాయి,కిరణ్,బిల్లా కృష్ణ,మంత్రి రమేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు

**సూర్య-గోదావరిఖని**



అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా గురువారం ఇక్కడి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఫార్మసిస్ట్‌లు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి, వారి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట థీమ్‌ను ఎంచుకుని, దానిపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఏరియా ఆసుపత్రి ఈ ఏసీఎంఓ డాక్టర్ బి.అంబిక హాజరై 29 మంది ఫార్మసిస్టులను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబికా మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్ట్‌ల కీలక పాత్రను హైలైట్ చేశారు. అత్యున్నత నాణ్యత గల వైద్యాన్ని నిర్వహించడానికి, ఫార్మసిస్ట్‌లు ఎల్లప్పుడూ వారి అధునాతన విశ్లేషణాత్మక నైపుణ్యాలతో పాటు ఆరోగ్య సంరక్షణ రంగంలో లోతైన అంతర్దృష్టితో సమాజానికి కట్టుబడి ఉంటారని చెప్పారు. కోవిడ్ సమయంలో నిరూపించబడినట్లుగా, ప్రాంతీయ, ప్రపంచ ఆరోగ్య సంక్షోభాలను పరిష్కరించడంలో ఫార్మసిస్ట్‌లు ముందంజలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్లు రమేష్, సతీష్, రామ్మోహన్, డాక్టర్ శ్రీనివాస్, అరవింద్, మురళీ కృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్, వేముల అశోక్, సింగరేణి ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ నిర్మల కుమారి, సుమంగళి, దారా సుశీల, అడప కుమారస్వామి, ఫార్మసిస్టులు పద్మలత, సరోజ వెంకటేశ్వర్లు, రత్నమాల, శ్రీనివాస్, గౌరీ, విజయలక్ష్మి, లక్ష్మి, సంతోష్, ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన్ దాయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుక

**సూర్య, ఇల్లంతకుంట**



భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పూర్వ సంస్థ భారతీయ జన సంఘ నాయకులు శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామీ, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రల సంతోష్, మండల ఉపాధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు మిట్టపల్లి మధు, పినికాశి అనిల్, కనకయ్య, శేఖర్,కార్యకర్తలు పాల్గోన్నారు.

## దుర్గాదేవి మండప నిర్వాహకులకు మాజీ సర్పంచ్ జిత్తు రూ.5 వేలు

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని పెద్దలింగా పూర్ గ్రామంలోని దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబేడ్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మండప నిర్వాహకులకు తాజా మాజీ సర్పంచ్ గొడిశేల జితేందర్ గౌడ్ చందాగా రూ.5 వేలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జితేందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ మాసంపై అవగాహన కార్యక్రమం

**సూర్య సిరిసిల్ల టౌన్**

పోషణమాసంను పురస్కరిం చుకొని డిడబ్ల్యుఓ, సిడిపిఓ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా డిడబ్ల్యు ఓ లక్ష్మీరాజం,సిడిపిఓ ఉమా రాణిలు మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం,పిల్లలకు అన్నప్రాసన,అక్షర బ్యాసం,పుట్టినరోజు వేడుకలు,ప్రీ స్కూల్ పుస్తకాలు,పోషకాహారములపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నిత్య జీవితంలో నూనె, పంచదార లాంటి పదార్థాలను వాడకం తగ్గించాలని కోరారు. 1000రోజుల ప్రాముఖ్య తపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుష్మిత,అంగన్వాడి టీచర్స్ జి.వింద్యారాణి, జి.అరుణ, బి.పద్మలత, ఆర్.సునీత, జి.జ్యోతి, ఎన్.మం జుల ఆయాలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.